RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and register.
News from the Unreached
AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 ‖ సంచిక :276 ‖ హైదరాబాద్ ‖ శనివారం, డిసెంబర్ 21, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12




## మందిర్-మసీదు వివాదాలు పెరగడం ఆందోళనకరం

- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్
- మన దేశం సామరస్యంగా ఉంటుందని ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉంది
- చిరకాలంగా మనం సామరస్యంతో జీవిస్తున్నాం
- ప్రపంచానికి సామరస్య సందేశాన్ని అందించాలంటే అందుకు మనం ఆదర్శంగా నిలవాలి

# రణరంగంగా మారిన తెలంగాణ అసెంబ్లీ

- ఫార్ములా-ఈ కారు రేసు కేసు రచ్చ అసెంబ్లీలో సాగింది.
- భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా తెలంగాణ అసెంబ్లీలో రగడ
- ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై చర్చ చేపట్టాలంటూ బీఆర్ఎస్ ఆందోళనకు దిగడంతో అధికార-విపక్షాల మధ్య యుద్ధం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే తమకు చెప్పు చూపించారని బీఆర్ఎస్..
- స్పీకర్‌పై దాడి చేశారంటూ కాంగ్రెస్ ఆందోళనలకు దిగాయి



హైదరాబాద్

రణరంగంగా మారింది తెలంగాణ అసెంబ్లీ. భూభారతి బిల్లుపై చర్చను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. పోడియం దగ్గర హరీశ్‌రావు తోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు హంగామా సృష్టించడంతో అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. ఉదయం జరిగిన గొడవకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చాయి. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దూకుడు చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో తెలంగాణ అసెంబ్లీ రెండుసార్లు వాయిదా పడింది. సభ ప్రారంభం కావడంకావడమే ఆందోళనకు దిగింది బీఆర్ఎస్. ఫార్ములా ఈ-రేస్ అంశంపై మాట్లాడిన హరీశ్‌రావు చర్చకు పట్టుబట్టారు. అయితే, గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాతే కేసు పెట్టారంటూ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అయినా, బీఆర్ఎస్ ఆందోళన కొనసాగడంతో సభను



## అలలపై ఇంజనీరింగ్ అద్భుతం

- అదిరిపోయే టెక్నాలజీతో వావ్ అనిపిస్తున్న దృశ్యం..!
- భారత్‌లో సముద్రంపై నిర్మించిన తొలి వంతెన పంబన్ బ్రిడ్జి.
- ఈ బ్రిడ్జిపై త్వరలోనే రైళ్ల రాకపోకలను ప్రారంభించేందుకు సర్కార్ ఏర్పాట్లు
- ఈ ప్రాజెక్టుకు రూ.550 కోట్లు ఖర్చవుతుందని అంచనా.
- ఆగస్టు 31 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని లక్ష్యం



## జేపీసీకి జమిలి బిల్లు

- లోక్‌సభలో తీర్మానం ఆమోదం
- ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు..
- ఉభయసభలు నిరవధిక వాయిదా
- పార్లమెంట్ గేటు వద్ద ఆందోళనలు, నిరసనలు చేపట్టరాదు
- స్పీకర్ ఓం బిర్లా

# మాకో ఇల్లు కావాలి

- ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు
- ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.
- ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది
- బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది.
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు



హైదరాబాద్

ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం లబ్ధిదారుల జాబితాను ప్రకటిస్తే.. పనులు ప్రారంభించేందుకు రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ఒక్కో ఇల్లుకు రూ.5 లక్షలు ఇవ్వనుంది. దీంతో మరికొన్ని డబ్బులు కలిపి ఇల్లు కట్టుకోవాలని చాలామంది ఆశగా ఉన్నారు. అటు లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేస్తున్నారు. ఈ సర్వే తర్వాత లబ్ధిదారుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. బాగానే ఉన్నా.. అసలు పొలిటికల్ సినిమా ఇప్పుడే స్టార్ట్ అయ్యింది. గ్రామాలు, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకుల ఇళ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇండ్ల కోసం ఎదురుచూసేవారు కాంగ్రెస్ లీడర్ల చుట్టూ తిరుగుతున్నారు. అన్నా.. మనకో ఇల్లు మర్చిపోకే.. అంటూ ఎక్కడ కలిస్తే అక్కడ గుర్తు చేస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో.. లీడర్లు కూడా ఆచితూచి మాట్లాడుతూ...




## కేటీఆర్‌కు భారీ ఊరట

- ఫార్ములా- ఈ కార్ రేసు.. హైకోర్టు సంచలన తీర్పు..
- వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చు
- ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు

హైదరాబాద్

ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు భారీ ఊరట లభించింది. వారం రోజుల వరకూ కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ తన దర్యాప్తును కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. ఈనెల 30 లోగా రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 27కి వాయిదా వేస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఫార్ములా-ఈ కారు రేసు



## మానవ తప్పిదం వల్లే కూలిన చాపర్

- జనరల్ బిపిన్ రావత్ మృతిపై లోక్‌సభలో రిపోర్టు
- రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే.
- ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది.

## ఫార్ములా - ఈ రేస్‌పై రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం

- కేటీఆర్‌పై పెట్టింది డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయింది
- రేసింగ్‌పై చర్చ జరపండి.. నిజనిజాలు ప్రజలకు తెలుస్తాయి.
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు




హైదరాబాద్

ఫార్ములా ఈ రేస్‌పై శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్ కుట్రలను ఎండగడుతూ.. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో .

# హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి

- ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవం
- అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
- ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుంది
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ ఫార్ములా కేసు సక్రమమే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఫార్ములా ఈ కారు రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నా... కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక ఇది అక్రమ కేసు ఎలా అవుతుందని ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున దీనిపై

# సంపాదకీయం

## ట్రంప్ మాటల అంతరార్థం..

అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ మరోసారి మన దేశాన్ని బెదిరించాడు. తమ ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే ఏ దేశమైనా వాటి మీద పన్నులు విధిస్తే తాము కూడా దెబ్బకు దెబ్బ తీస్తామని అలాంటి దేశాలలో భారత్ కూడా ఉందని ట్రంప్ విలేకర్ల సమావేశంలో చెప్పాడు. తొలిసారి అధికారానికి వచ్చినపుడు చైనాపై వాణిజ్య పోరును ప్రారంభించటమే కాదు. మన దేశం నుంచి చేసుకొనే దిగుమతులపై ప్రాధాన్యత వ్యవస్థ విధానం (జిఎస్‌పి)లో భాగంగా ఇస్తున్న రాయితీలను కూడా రద్దు చేసిన పెద్దమనిషి ట్రంప్. మన దేశాన్ని తమ వలలోకి లాక్కొనేందుకు అంతకు ముందు అమెరికా విసిరిన బిస్కెట్ వంటిది ఆ రాయితీ. ట్రంప్ చర్యకు ప్రతిగా మనం కూడా అమెరికా ఉత్పత్తులపై పన్ను విధింపుకు పూనుకున్నాం. వాటి మీద ప్రపంచ వాణిజ్య సంస్థలో పరస్పరం మూడేసి కేసులు దాఖలు చేశారు. వాటిని పరిష్కరించుకోవాలని కొద్ది నెలల క్రితం ఇరు దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి. ఆ స్ఫూర్తిని దెబ్బ తీసేందుకు ట్రంప్ పూనుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమెరికా నుంచి మనం చేసుకొనే దిగుమతుల కంటే మన ఎగుమతులే ఎక్కువగా ఉండి వాణిజ్య మిగులులో ఉన్నాం. దాన్ని పూడ్చేందుకు తమ వస్తువులను కొనుగోలు చేయాలని లేకుంటే వాణిజ్య పోరుకు దిగుతానని హెచ్చరించటమే ట్రంప్ మాటల అంతరార్థం. పరస్పరం ఇచ్చిపుచ్చుకోవటమనే పదం ఎంతో ముఖ్యం. వారు ఒక సైకిలు పంపితే మేము మరో సైకిలు పంపుతాం. వారు గనుక వంద లేదా రెండువందల శాతం పన్ను విధిస్తే మేమూ అదే చేస్తాం. చైనా, బ్రెజిల్, భారత్ వంటి దేశాలు అలా చేస్తున్నాయన్నాడు. వారు మార్చుకుంటే మంచిది. లేకుంటే మేమూ అదే చేస్తాం అన్నాడు. ప్రపంచ వాణిజ్య సంస్థ సమాచారం ప్రకారం 2023లో రక్షణ చర్యల్లో భాగంగా తృణధాన్యాలపై 193శాతం, పాల ఉత్పత్తుల మీద 188, ఖనిజాలు, లోహాలపై 187, నూనెగింజలు, ఖాద్యతైలాలపై 164, పానీయాలు, పొగాకుపై 150, పండ్లు, కూరగాయలపపై 132, రసాయనాలపై 56, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలపై 53, చేపలు, వాటి ఉత్పత్తులపై 35 శాతాల చొప్పున అమెరికా దిగుమతి పన్ను విధిస్తున్నది. దాని నిర్వాకం ఇలా ఉంటే ఇతర దేశాలపై ఎదురు దాడికి దిగుతున్నది. జో బైడెన్‌తో మన దేశం కుదుర్చుకున్న అవగాహన ప్రకారం ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై పన్ను తగ్గి ఎగుమతి అవకాశాలు మెరుగుపడతాయని ఆ రంగాల వారు ఆశిస్తుండగా ట్రంప్ చేసిన తాజా ప్రకటనతో పరిస్థితి తిరిగి మొదటికి వస్తుందా అన్న అనుమానం కలుగుతున్నది. అయితే మీ ఇల్లు మా ఇంటికి ఎంత దూరమో మాదీ అంతే అన్న లోకోక్తి తెలిసిందే. అమెరికా లేకపోతే పూట గడవదు అనే పరిస్థితి ఎవరికీ లేదు. అమెరికాతో సహా అన్ని దేశాలూ ఏదో ఒకదాని కోసం ఇతరుల మీద ఆధారపడాల్సినవే. జపాన్ సంస్థ నోమురా అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందు వెల్లడించిన నివేదికలో ట్రంప్ గెలిస్తే రెండు దేశాల మధ్య ఉన్న వాణిజ్య విబేధాలను పక్కన పెడతాడని, చైనాపై ఆంక్షలను పెంచుతాడని, దాని స్థానంలో భారత్‌ను ముందుకు తెస్తాడని, అది ఎంతో ఉపయోగమని చెప్పింది. ఇక ట్రంప్ గతానికి వస్తే మన దేశం గురించి అన్న మాటలు ఇన్నిన్ని కాదు. అయినప్పటికీ అబ్‌కి బార్ ట్రంప్ సర్కార్ అంటూ ప్రధాని నరేంద్రమోడీ అమెరికా వెళ్లి మరీ అక్కడ ప్రచారం చేసి వచ్చారు. అయితే గత ఎన్నికల్లో ట్రంప్ మట్టికరిచాడు. మోడీ పరువు గంగలో కలిసింది. దిగుమతి పన్నులను భారత్ దుర్వినియోగ పరుస్తున్నదన్నాడు ట్రంప్. ప్రపంచంలో ఎక్కువ మొత్తాలను విధిస్తున్న దిగుమతి పన్నుల చక్రవర్తి వంటి పదాలతో అవమానించాడు. అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌ను పక్కన పెట్టాలన్న బ్రిక్స్ దేశాలు వెనక్కు తగ్గి అలాంటిదేమీ లేదని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుంటే ప్రతికూల చర్యలు తప్పవని బెదిరించాడు. ఇటీవలి సంవత్సరాలలో మనదేశ విదేశీ వాణిజ్య భాగస్వాములలో చైనా, అమెరికా ఒకటి రెండు స్థానాలలో ఉంటున్నాయి. ట్రంప్ ఎన్ని మాటలు మాట్లాడినా అమెరికా అధ్యక్షుడు భారత్‌కు మిత్రుడని, రెండు దేశాల సంబంధాలు మరింతగా విస్తరిస్తాయని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వంటి వారు పొగుడుతూనే ఉన్నారు. హెచ్1బి వీసాల గురించి అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. గడచిన పది సంవత్సరాలలో చూస్తే అవి తగ్గాయి తప్ప పెరగలేదు. అమెరికా విధాన జాతీయ సంస్థ (ఎన్.ఎఫ్.ఏ.పి) సమాచారం ప్రకారం 2014-15లో ఉన్న వీసాల సంఖ్యతో పోలిస్తే ఎనిమిదేళ్ల కాలంలో 75 శాతం తగ్గాయి. అమెరికాలోని మనదేశ కంపెనీల రిక్రూట్‌మెంట్లు కూడా తగ్గాయి. అమెరికాకు అగ్రస్థానమే తన లక్ష్యం అని చెబుతున్న ట్రంప్ అధ్యక్షుడుగా కొలువు తీరాక నిజంగా ఏం చేస్తాడో చూడాల్సి ఉంది.

# భారతీయ మహిళా సంస్కృతికి నిలువుటద్దం చీర కట్టు



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అనాదిగా భారత ఉపఖండ సాంస్కృతిక వారసత్వానికి, నేతన్నల హస్తకళా నైపుణ్య వికాసానికి పెట్టింది పేరు మహిళలు ధరించే సప్తవర్ణాల చీర. ఎలాంటి కుట్లు లేకుండా పొడవైన పలు అద్భుత డిజైన్లతో చీరను మహిళలు నడుం చుట్టు ధరించి, కొంగును భుజాన వేసుకొని చక్కటి సింగులతో కాళ్ల వరకు వేలాడే విధంగా బొడ్లో చెక్కుకుని, శరీరానికి హత్తుకునే విధంగా జాకెట్ ధరించి మహిళల అందాలను ద్విగుణీకృతం చేసే చీర మన భారతీయతకు మరుపురాని చిహ్నం. చీర కట్టు, నుదుటిన బొట్టు, కళ్లకు కాటుకతో భారతీయత ఉట్టిపడే సనాతన సాంప్రదాయం మన స్త్రీ సమాజానికే వన్నె తెచ్చి పెడుతున్నది.

వందల నుంచి లక్షల వరకు ధరలు పలికే చీరలు:

నేడు మార్కెట్లో రెండు, మూడు వందల రూపాయల విలువ చేసే కాటన్ చీరల నుంచి మొదలుకొని, లక్షల విలువ కలిగిన పట్టు చీరల వరకు పలు రకాలైన, ఆకర్షణీయ డిజైన్లతో చీరలు మహిళల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారతీయ వివాహ, ఇతర శుభకార్యాల్లో మహిళలు, బాలికలు అందమైన, ఆకర్షణీయమైన చీరలను ధరించి ఆ శుభ వేడుకలకు ఆనంద రంగులను అద్దడం చూస్తున్నాం. ఇద్దరు మహిళలు కలిస్తే తప్పనిసరిగా చీరల ప్రస్తావనలు రాక మానవనేది కఠిన వాస్తవం.

చీర కట్టు పరిణామ క్రమం:

ఇండస్ వ్యాలీ సంస్కృతిగా క్రీస్తుకు పూర్వం 2,800 – 1,800 కాలంలో ప్రారంభంపైన చీర కట్టు నేటికీ అంతే ఆదరణను కలిగి ఉంటున్నది. నవ్య చీరల రూపం క్రీ పూ 300ల్లో రావటం, క్రీ శ 1200ల్లో చీరలు నేసే పరిశ్రమలు ఏర్పడడం, బ్రిటీష్ పాలన సమయంలో 1600–1940ల్లో చీరలకు ఆధునిక రూపం ఇవ్వడం, 1950ల్లో సినిమాల ద్వారా చీర కట్టు ప్రచారం కావడం, 2015 నుంచి ప్రపంచ చీరల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతోంది. మహిళలు చీరలను దాదాపు 80 రకాలుగా ధరించడం గమనిస్తున్నాం. నేడు ఇండియాతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాల్లో చీరలను ధరించడం మన మహిళలకు అలవాటుగా మారింది.

చీరలు పలు రకాలు:

చీర కట్టులో మహిళలు అందంగా కనిపించడం, చీరలు స్త్రీ సమాజ చిహ్నాలుగా మారడం గమనిస్తున్న ప్రపంచ మానవాళి ప్రతి ఏట 21 డిసెంబర్‌న "ప్రపంచ చీరల దినోత్సవం (వరల్డ్ సారి డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ఆధునిక డిజిటల్ యుగంలో చక్కటి అంచుల రంగులు/డిజైన్‌లో తో ఆర్గాంజా చీరలు, బోల్డ్ నియాన్ చీరలు, బెనారస్ చీరలు, బార్డర్‌లెస్ చీరలు, టిష్యూ చీరలు, పస్టెల్ సెక్విన్ చీరలు, 3డి బొమ్మలు కలిగిన చీరలు, టస్సెల్ చీరలు, ఇక్కత్ చీరలు, చందేరీ చీరలు, పైథాన్ చీరలు, పటోలా చీరలు, భుజ్ బంధనీ చీరలు, మెటాలిక్ చీరలు, జిమ్మీ ఛూ చీరలు, వెల్వెట్ చీరలు లాంటి డిజైనర్ సారీస్‌ను మహిళలు మక్కువతో ధరించడం చూస్తున్నాం.

భారత చీరల రాజధాని:

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు వివిధ సందర్భాల్లో భారతీయ చీరల గొప్పదనాన్ని చాటడానికి విలక్షణ రీతుల్లో ఫాషన్ పరెడ్లు నిర్వహించడం, వాటికి మహిళల విశేష ఆదరణ లభించడం చూస్తున్నాం. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణ భారతంలో పలు రకాల చీరల నేతలు/ఉత్పత్తి జరుగుతున్నది. తమిళ నాడులోని "కాంచీపురం" పట్టణం "భారతీయ చీరల రాజధాని"గానే కాకుండా 'సిటీ ఆఫ్ సిల్క్స్'"గా కూడా పేరుగాంచి మహిళల అభిరుచులకు అనుగుణంగా సిల్క్ చీరలను తయారు చేసే కేంద్రంగా భాసిల్లుతున్నది.

తెలుగు రాష్ట్రాల్లో ఆదరణ పొందిన చీరలు:

ఏపీలోని వెంకటగిరి పట్టణం చేనేత వస్త్ర నైపుణ్యాలకు వెంకటగిరి సిల్క్ చీరలు ప్రసిద్ధి చెందినవి. అదే విధంగా తెలుగు రాష్ట్రాల మహిళల మన్ననలు పొందిన చీరల్లో ఉప్పాడ పట్టు, పోచంపల్లి, గద్వాల్, కంచి కలంకారి, ఇక్కత్, ధర్మవం, హాండ్ ప్రింట్, మైసూర్ సిల్క్, చెట్టినాడ్, కసవు, మంగళగిరి, కంచీవరం లాంటి అనేక రకాలు ఉన్నాయి.

ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా "ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి, సాంస్కృతిక పరిరక్షణ"లో భాగంగా మన వస్త్రాలంకరణల సంరక్షణకు పెద్ద పీట వేయడం జరిగింది. అందమైన, ఆకర్షణీయమైన డిజైన్లతో చీరల ఉత్పత్తులు కొత్త పుంతలు తొక్కడానికి కారణమైన నేతన్నల హస్తకళా నైపుణ్యాలను ప్రశంసిస్తూ, చీర కట్టు ఆచారాన్ని కొనసాగిస్తూ, మహిళలు/బాలికలు మనదైన చీర కట్టుకు పట్టం కట్టి తమ సౌందర్యాలను పలు రెట్లు పెంచుకోవాలని కోరుకుందాం, గౌరవానికి ప్రతీకలుగా చీర కట్టును ప్రోత్సహిద్దాం.

# నాయకులకు అందలం

## జనులకు అథఃపాతాళం

దేశమంతా సమగ్ర కులగణన చేపట్టని పార్టీ నుంచి వెనుకబడిన కులాల ప్రతినిధి ఆర్ క్రిష్ణయ్య పెద్దల సభకు పంపారు. మొన్నటి వరకు వైసిపిలో ఎంపిలుగా వెలగబెట్టిన ఆర్ క్రిష్ణయ్య, బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ ఇప్పుడు కండువా మార్చి తెలుగుదేశం, బిజెపి పంచనచేరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏటా రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పిన పార్టీ కనీసం లక్ష ఉద్యోగాలు కూడా భర్తీచేయలేని పరిస్థితి. 8 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 శాతం ఇబిసి రిజర్వేషన్ కల్పించారు. ఉన్న అరకొర నియామకాల్లో ఇబిసి వర్గాలకు ఒబిసిల కంటే తక్కువ కటాఫ్ మార్కులతో వెనుకబడిన వర్గాలకు శరాఘాతంగా మారింది. దేశంలోని అన్నిరాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందేనని బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు , ఎంత శాతం ఉన్నారో తెలుస్తుంది. జనాభాలో 54 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27% రిజర్వేషన్ కల్పించారు. జనాభా 54% ఉన్నా అన్నిరంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండలస్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవై శాతం వెనుకబడిన తరగతులు ఉన్నాయి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని బిజెపి సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి స్పష్టంగా ఉంది. బిసి కులగణన చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి.

బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు? కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తేలుతుంది. దేశసామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని బిజెపి సర్కారు ఆ పని చేయడంలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల దురదృష్టం ఏమంటే ప్రతిపక్షం, అధికార పార్టీలు బిజెపితో అంటకాగి తిరుగుతున్నాయి. గతంలో ఇడి బ్యాంకులను ముంచడం లో ప్రధాన పాత్ర పోషించిన తెలుగుదేశం నాయకులు బిజెపిలో చేరి పునీతులైనారు. పన్నెండు సంవత్సరాల క్రిందట జన్ లోక్‌పాల్ బిల్లు పెట్టడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రధాన భూమిక పోషించిన గాంధేయవాది అన్నాహజారే ప్రియశిష్యులు నేడు లిక్కర్ స్కాంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సామాన్య మదుపరుల ఆస్తులు లక్షల కోట్లు ఆవిరవుతున్నా, ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగం కుదేలవుతున్నా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపక్షాలు పట్టుబట్టినా ప్రభుత్వం చలనం లేదు. దేశంలో కులగణన చేపట్టకుండా, సామాజిక సమగ్రత లేకుండా, మహిళలపై, ముస్లింలపై, రైతులపై, కార్మికులపై దాడులు జరుపుతున్నా బిజెపి పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రిష్ణయ్య ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తారు. ప్రభుత్వంపై నోరుమెదపని బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకట రమణ లాంటి నాయకులను ఏమనాలి? జాతీయ ప్రయోజనాలు మరుగుపడినచోట ఉత్పాతాలే మిగులుతాయి. పాఠం నేర్వకపోతే ఏ దేశమైనా మునగక తప్పదు. మన దేశంలో ఆర్థిక వృద్ధి అంచనాలు గత నాలుగు సంవత్సరాలుగా పేలవంగా ఉన్నాయి. ఉద్యోగాలు సృష్టించటమనేది ప్రభుత్వానికి ఎదురయ్యే అతిపెద్ద అవరోధంగా ఉంది. జనాభా రీత్యా ప్రపంచంలో అతిపెద్ద దేశంగా భారతదేశం తన యువ కార్మికశక్తిని ఇముడ్చుకోవాలంటే ఏటా 1.30 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుంది.

అయితే 2016 నవంబర్‌లో చేసిన నోట్ల రద్దు దెబ్బకు కుదేలైన చిన్న వ్యాపారాలపై జిఎస్‌టి అమలుతో మరోసారి గట్టి దెబ్బతిన్నాయి. వాటితో చాలా వ్యాపారాలు మూతపడ్డాయి. ఫలితంగా లక్షలాది మంది, ప్రత్యేకించి అసంఘటిత రంగంలోవారు ఉద్యోగాలు కోల్పోయారు. దేశంలో వ్యవసాయం, నిర్మాణ రంగం, చిన్నపరిశ్రమలు, అతిపెద్ద ఉద్యోగ రంగాలు. ఎందుకంటే కార్మికశక్తి ఎక్కువ అవసరమైన రంగాలవి. కానీ ఈ మూడు రంగాలూ ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగాలు సృష్టించలేకపోతున్నాయి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక వృత్తిదారుల బతుకులు ఉన్నత స్థితికి చేరాల్సిందిపోయి నీచస్థితికి చేరడం మొదలైంది. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది. రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకు వస్తే దోపిడీ చేసేవారు అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఒబిసిల్లో 983 కులాలకు ఐదేండ్లు ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. ప్రధాని మోడీ నేతృత్వంలో చేతగాని పాలన సాగుతున్నది. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4% పెరిగింది. ప్రభుత్వరంగ సంస్థలు దివాళా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఎఎల్ ప్రైవేటుపరం చేస్తున్నారు. దేశజనాభాలో 54% బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బిజెపి గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బిసిలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు.

కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇబిసి వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక సామాజిక వెనుకబాటు మాత్రమే. కేంద్రంలో బిజెపి ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఒబిసిల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10% రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం 10% కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఒసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం బిసిలకు 54% రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. అన్ని సామాజిక, రాజకీయ శక్తులు ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారత దేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆర్ఎస్ఎస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఐక్య ఉద్యమాలు నిర్మించాలి.

# తెలుగు భాషకు "వేదం" ఎనలేని సేవ



పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్రవ్మాయమున క్రొత్త యుగమును సూచిక అయింది. వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయనచూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపినా మార్గములు అనేకాలు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం. సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు , నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి...వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్థవంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతంలలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించేవారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు. 1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్తమాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త వ్యాఖ్య శతాధిక వసంతాల ను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద – సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము–నాటకముకథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర – ప్రథమ సంపుటం, చరిత్ర రచన – ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణమువ్యామోహము తదితరుల అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము – చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణీయము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనముతానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వతంత్ర స్వతంత్ర', 'మహామహోపాధ్యాయ', 'విద్యాదానవ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు. 1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది.

వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.

# హనుమ అంటే గుర్తొచ్చేది అర్జానే

పౌరాణిక చిత్రాలలో హనుమంతుని వేషం ధరించి, తెలుగు ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నటుడు అర్జా జనార్ధన్ రావు. హనుమ అనగానే గుర్తువచ్చే విధంగా ఆయన దేహ దారుఢ్య రూపం, నటన అలా ఆంజనేయుని ప్రతిరూపంగా ఉండేవి. హనుమంతుడే ప్రత్యక్షంగా కనిపిస్తున్నా డా అన్నంతగా, ఆయన ఆ పాత్ర పోషణలో లీనమై నటించే వాడు. అర్జా జనార్ధనరావు (డిసెంబర్ 21, 1926 – నవంబర్ 4, 2007) ప్రసిద్ధ తెలుగు నాటక, సినిమా నటుడు.

అర్జా జనార్ధన రావు1926 డిసెంబరు 21నకాకినాడలో జన్మించాడు. స్వస్థలం కాకినాడలోనే బి.ఎ., బి.ఎస్.సి చదువుకున్నాడు. చదువుకొనే సమయంలోనే ఆయనకు నాటక రంగంలో కొంత అనుభవం కలిగింది. ఆయనకు చిన్నతనం నుండి ఆటలమీద, కసరత్తులు చేయడం మీద ఉత్సాహం ఉండేది. ఆ ఉత్సాహమే ఆయనను మిస్టర్ ఆసియా, మిస్టర్ హెర్క్యులస్ (1954), మిస్టర్ ఇండియా (1955)గా ఎన్నిక చేసింది. అయన శబ్దగ్రహణ శాఖలో డిప్లొమా చదివి కొన్నాళ్ళు శ్యామలా స్టుడియోలో రికార్డిస్ట్‌గా పనిచేశాడు. లవకుశ (1963)బీ శ్రీకృష్ణావతారం (1967)బీ వీరాంజనేయ (1968)బీ శ్రీ రామాంజనేయ యుద్ధం (1974)బీముత్యాల ముగ్గు (1975)బీశంకరా భరణం (1979)బీ త్యాగయ్య (1981)బీ శ్రీ ఆంజనేయ చరిత్ర (1981)బీ దేవాంతకుడు (1984)బీ తదితర చిత్రాలలో జనార్ధన్ రావు విభిన్న పాత్రలు పోషించారు. 2007 నవంబరు 4 (వయసు 80)న ఆయన మరణించాడు. డిటెక్టివ్ నవలా రచయిత విశ్వప్రసాద్ కథ, మాటలు సమకూర్చిన, 1969 జూలై 25న సినిమా విడుదలైన, కృష్ణ, గుమ్మడి, ఎస్వీ రంగారావు, వాణిశ్రీలు ప్రధాన పాత్రధారులుగా ఉన్న జగత్ కిలాడీలు' చిత్రంలో జనార్ధన్ రావు భిన్నమైన పాత్రలో నటించాడు. ఈ సందర్భంగా రామాంజనేయ యుద్ధం చిత్రంలో ఒక పాటను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. జనార్ధన్ రావు ... ఆంజనేయ పాత్రలో లీనమై నటించగా, ఆ సన్నివేశంలో, ఆయన హావభావాలు నాటి సినిమా ప్రియులు ఎన్నటికీ మరచి పోలేనివి. 1975లో పొట్లూరి వెంకట నారాయణ, ఎన్.ఎస్.మూర్తి కలిసి శ్రీరామాంజనేయ యుద్ధం పేరుతో కలర్ సినిమా నిర్మించారు. బాపు దర్శకత్వం వహించిన సినిమాకు ముళ్లపూడి వెంకటరమణ మాటలు రాయకుండా ఉన్న అరుదైన సినిమా శ్రీ రామాంజనేయ యుద్ధం.

బాపు–ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వచ్చిన తొలి సినిమా శ్రీరామాంజనేయ యుద్ధం. గతంలో గబ్బిట వెంకటరావు రాసిన పద్యనాటకం లోని పద్యాలను యథాతథంగా వాడడంతో సంభాషణలు కూడా అతని చేత రాయించారు. ఎన్టీఆర్ రాముడిగా, అర్జా జనార్ధనరావు ఆంజనేయుడుగా, బి.సరోజదేవి సీతగా, ధూళిపాళ్ల యయాతిగా నటించిన ఈ చిత్రానికి కె.వి.మహదేవన్ సంగీతం సమకూర్చారు. ఇందులో ఆంజనేయుడు ఆలపించే రెండు ఆర్ద్రమైన పాటలను వినూత్నంగా ఉంటుందని రఘురామయ్య చేత పాడించారు. వాటిలో మొదటిది 'రామ నీలమేఘ శ్యామా కోదండరామా' కాగా, రెండవది 'శరణు శరణయా జానకిరామా, కరుణ జూపవా మారుతిపై సాకేత సార్వభౌమా' అనే పాట. ఈ రెండవ పాటకు కె.వి. మహ దేవన్ ఒక హిందీ పాట బాణీని అనుకరించడం వింతగా చెప్పుకున్నారు. అందుకు కారణం...మహదేవన్ ఎప్పుడూ ముందుగా ఇచ్చే బాణీకి పాట స్వరపరచ లేదు. కవి రాసిన ఎటువంటి పాటకైనా అద్భుతంగా బాణీలు కట్టటం మహదేవన్ నైజం. అందుకు భిన్నంగా 'సాకేత సార్వభౌమా' పాటకు మహదేవన్ అనుకరించిన హిందీ పాట దోస్తీ లోనిది. 1964లో రాజశ్రీ ప్రొడక్షన్స్ నిర్మాత తారాచంద్ బరజాత్యా సత్యన్‌బోస్ దర్శకత్వంలో నిర్మించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం 'దోస్తీ'లో మహమ్మద్ రఫీ పాడిన 'చాహూంగా మై తుజ్హే సాంఝ్ సవేరే...ఫీర్ భి కభీ ఆబ్ నామ్ కో తేరే ఆవాజ్ మై న దూంగా' మహదేవన్ అనుకరించడాన్ని విశేషంగా చెప్పుకుంటారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి) విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు శుక్రవారం మహాదేవపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలోని వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ రూమ్ లను తనిఖీ చేశారు. నూతన డైట్ మెనూ పరిశీలించి మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి గూడ బాగా చదువుతున్నారని అభినందించారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు.

పాఠశాల పక్కన గల ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఓపి రిజిస్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్ వార్డు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పైకప్పు లికేజి అవుతుందని, మరమ్మత్తులు చేపించాలని సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

సిబ్బంది సమయ పాలన పాటిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డాక్టర్ సుస్మిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

# పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను మార్చి వరకు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి)చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను మార్చి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహదేవపూర్ మండలం బీరసాగర్ వద్ద చిన్న కాళేశ్వరం వద్ద గోదావరి నుండి నీటిని తరలించడానికి 250 మీటర్లు వరకు తరలించడానికి చేపట్టిన పంప్ హౌస్ హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి మాసంలో డ్రై రన్ నిర్వహించాల్సి ఉందని పనులల్లో వేగం పెంచాలని మెగా ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు నిర్దేశించిన సమయానికి పూర్తి చేయడం ద్వారా సాగుకు నీరందించడానికి అవకాశం కలుగుతుందని తద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని, అలాగే పంప్ హౌస్ లో విద్యుత్ సంబంధిత పనులను రానున్న మార్చి మాసం నాటికి పూర్తి చేసి డ్రై రన్ నిర్వహణకు సిద్ధం చేయాలని ఆదేశించారు. మోటర్లు, పంప్ హౌస్ మరమ్మత్తు పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ పనుల్లో నాణ్యత పాటించాలని స్పష్టం చేశారు. జాప్యానికి తావులేకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని, పనులు ప్రగతిపై ఎప్పటి కపుడు నివేదికలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, తహసీల్దార్ కృష్ణ, డీఈలు సూర్యప్రకాశ్, ఉపేందర్, మెగా డిజిఎం వైవీ రావు,
తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యలను పరిష్కరించి, హక్కుపత్రాలు ఉన్నసాగుకు సహకరించని ఫారెస్ట్ అధికారుల నుండి రైతులకు రక్షణ కల్పించాలి

## ఐటీడీఏ పీవో కి మెమోరండం అందజేసిన న్యూడెమోక్రసీ నేతలు



కొత్తగూడ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి ):కొత్తగూడ, గంగారం మండలాలలో నెలకొని ఉన్న పోడు భూముల సమస్యలను పరిష్కరించి ఫారెస్ట్ అధికారుల నుండి సాగు రైతులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఈరోజు కొత్తగూడ లో ఐ టి డి ఏ ఏటూర్ నాగారం ప్రాజెక్టు అధికారి పి ఓ గారి ఆధ్వర్యంలో జరిగిన గిరిజన దర్బార్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బుర్కా వెంకటయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ కొత్తగూడ,గంగారం ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి గిరిజన పేద ప్రజలకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోడు భూములను సాధించి పెట్టిందని దానిని నేడు ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటూ సాగు చేయకుండా చేస్తున్నారని. హక్కు పత్రాలు కలిగి ఉన్న పోడు భూములలో కూడా సాగు చేయకుండా పోడు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ఫారెస్ట్ అధికారుల వద్ద ఇప్పటికీ పోడు భూములకు హక్కు పత్రాలు వచ్చినా కూడా వాటిని పంపిణీ చేయకుండా వారి వద్దనే ఉంచుకున్నారు వాటిని వెంటనే హక్కుదారులకు ఇవ్వాలని. ట్రెంచ్ లు తీసిన పోడు భూములకు వచ్చిన హక్కు పత్రాలను వెంటనే పంపిణీ చేయాలి వారు కోరారు. అంతేకాకుండా గోదావరి జలాలను పాకాల చెరువు ద్వారా కొత్తగూడ గంగారం ప్రాంత రైతులకు ఎత్తిపోతల ద్వారా అందించాలనివ్యవసాయ రైతుల సౌకర్యార్థం కొత్తగూడ మండల కేంద్రంలో మార్కెట్ యార్డును, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఇడంపాక శ్రీశైలం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి, ఈసం సారయ్య, ఈసం జోగయ్య, నారాయణ, పి వై ఎల్ మండల అధ్యక్ష కార్యదర్శులు, తాళ్ల పెల్లి ప్రభాకర్, ఈసం రామస్వామి, గట్టి వెంకన్న, గట్టి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దహనం..



వెంకటాపురం డిసెంబర్ 20 (వుదయం ప్రతినిది) వెంకటాపురం మండల కేంద్రంలో నీ అంబేద్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ ను దహనం చేయడం జరిగింది. అనంతరం ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో సయ్యద్ హుస్సేన్ మాట్లడుతూ అంబేద్కర్ అందరివారని కొందరివారు కారని , అయన పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని,బహిరంగ క్షమాపణ చెప్పాలని, కేంద్ర మంత్రి వర్గం నుండి భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అంబేద్కర్ అంటే దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాదని , భారత దేశ ప్రజల ఆరాధ్య దైవం అని గుర్తు పెట్టుకోవాలని బి జె పి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ అధ్యక్షులు చీడెం శివ ,యువ నాయకులు బాలసాని వేణు, చిట్టెం టాకయ్య,కిరణ్,మనోజ్,శ్రీను,రమేష్,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలి

నడికూడ, డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి): ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండాఉద్యోగ నియామకాలు చేయవద్దని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవిందు నవీన్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు.

గతంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఉద్యోగ నియామకాలు జరుపుతా మని మాట ఇచ్చారని ఆ ప్రకారంగానే రాష్ట్రంలో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు జరిపి మాదిగలకు న్యాయం చేయా లని విజ్ఞప్తి చేశారు

# భగవంతుని గుణగానమే పాప విమోచనకు రక్ష



నిర్మల్ జిల్లా 20 డిసెంబర్ 2024 (వుదయం ప్రతినిధి)స్థానిక లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానం,దేవరకోట లో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగాజరుగుతున్నాయ్. నేనున్నాను గోదాదేవి రచించిన తిరుప్పావై గ్రంథములను ఐదవ పావురాళ్లు టి.టి.డి వారి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ప్రవచకులు టీ.కె .రామకణ్ణన్ వివరిస్తూభగవన్నామస్మరణం, భగవన్నామధ్యానం. మనలోనిసంచిత,ఆగామి,ప్రారబ్ధ పాపాలను(అంటే భూత,భవిష్యత్,వరతమాన)స్వామి నామ పఠనంచేత అగ్నిలో వేసిన దూషించే నశించని తెలిపారు. అలాగే టిటిడి వారి ఏడిపిపిపి పర్యవేక్షకులు శ్రీమాన్.వేసిన విజయకుమారాచార్యులు గారు పాల్గోని ప్రాజెక్టర్ ముఖ్య ఉద్దేశ్యంతోనే,తిరుప్పావై గ్రంథ గొప్ప తమ్మును తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొండా శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు మరియు కార్య నిర్వాహణ అధికారి అర్చకులు నవీన్భక్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.

## కేంద్ర హోం శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి .

## ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజాసంఘాల డిమాండ్.




భూపాలపల్లి డిసెంబర్20(వుదయం ప్రతినిధి): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో జిల్లా ప్రజాసంఘాల ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ కెవిపిఎస్ జిల్లా ప్రజాసంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 200మంది విద్యార్థులతో. నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.. బొడ్డు స్మరణ కుమ్మరి రాజు ఆత్మూరి శ్రీధర్.. ఆత్మూరి శ్రీకాంత్. మాట్లాడుతూ... ఏదైతే గదా మూడు రోజుల క్రితం పార్లమెంటు సమావేశాలు జరిగినటువంటి సందర్భంలో అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే బర్త్ రఫ్ ఆఫ్ చేయాలని తక్షణమే తన యొక్క ఎంపీపదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు అంబేద్కర్ పై చేసినటువంటి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలనీ అదేవిధంగా భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని.. ప్రజాసంఘాలు భూపాలపల్లి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన మరియు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల మధ్య కులం పేరిట మతం పేరిటగా చిచ్చు పెడుతూ అధికారాన్ని దగ్గర పెట్టుకుంటూ దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం సిగ్గుచేటు అని వారు ఈ సందర్భంగా వారు అన్నారు అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం హక్కుల ప్రకారంగా ఈరోజు కేంద్రంలో హోం శాఖ మంత్రి పదవి అనుభవిస్తున్న అమిత్ షా సిగ్గు విడిచి మరచి అంబేద్కర్ పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం అని వారు అన్నారు.. అదేవిధంగా దేశంలో ఒక దిక్కు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువస్తూ విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.. ఏదైతే పార్లమెంటు సమావేశాల్లో అంబేద్కర్ పై మాట్లాడినటువంటి మాటలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది.. అదేవిధంగా దేశ ప్రధానమంత్రి అయినటువంటి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అటు విద్యార్థులను ఇటు సమాజాన్ని మొత్తం అతలాకుతలం చేస్తూ ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్న తీరు స్పష్టంగా కనబడుతుందని వారు అన్నారు రాబోయే రోజుల్లో గత ప్రభుత్వాలకు పట్టిన గతే బీజేపీ ప్రభుత్వానికి పడుతుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు తక్షణమే బిజెపి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేరుస్తూ అదేవిధంగా చదువుకునే విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.

బిజెపి ప్రభుత్వం మతం పేరుతో కులం పేరిట విద్యార్థుల మధ్య అదేవిధంగా సమాజం పట్ల నిర్వీర్యంగా ఉంటూ మతకల్లోహాలు రేపితే భవిష్యత్తులో ఈ బిజెపి ప్రభుత్వాన్ని దేశం నుంచి తరిమికొడతామని ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హెచ్చరించడం జరిగింది..

# రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నడికూడ, డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి): రైతులు సమగ్ర సస్య రక్షణ చర్య లు పాటించాలని ఉద్యాన శాస్త్రవేత్త నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో రైతులకు మిరప తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగా హన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరప తోట సాగు చేసే రైతులు నారుమడి దశ నుంచే సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కొమ్మకులు తెగులు సోకిన మిరప తోటలను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

## అజాంజాహి మిల్లు కార్మిక భవనం వివాదంలో కీలక పరిణామం

జనగామ, డిసెంబర్20(వుదయం ప్రతినిధి): అజాంజాహి మిల్లు కార్మిక భవనం వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. గురువారం కార్మిక భవన స్థలాన్ని వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్ పరిశీలించి, కీలక ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అర్హత ఉన్నప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు : పిట్టల బాలయ్య



యాదాద్రి భువనగిరి /డిసెంబర్ 20 వుదయం పతినిధి - మోత్కూరు మున్సిపాలిటీ 9 వార్డులోఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోత్కూరు మున్సిపల్ 9 వార్డు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్ పిట్టల బాలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదల కోసం ఇంటిని నిర్మించడానికి తీసుకొచ్చిన గొప్ప పథకమే ఇందిరమ్మ ఇండ్లు పథకం అన్నారు. ఆరు గ్యారెంటీ లకు దరఖాస్తు చేసుకున్న, అర్హత వున్న ప్రతీ ఒక్కరికీ ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తదని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే కు వచ్చే ఎన్యుమారెటర్స్ కు అందరూ సహకరించాలని పిట్టల బాలయ్య సూచించారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఎన్నికల నిర్వహణపై అవగాహన కార్యక్రమం!



హనుమకొండ, డిసెంబర్ 20(వుదయం జిల్లా ప్రతినిధి) : భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు నిర్వాణ విధానంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని, విద్యార్థులు ఒక స్పష్టమైన విధానపరమైన నిర్ణయాలతో ముందుకు పోవుటకు కట్టుబడి ఉండాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు.

శుక్రవారం కళాశాలలోని సామాజిక శాస్త్రాల విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం పెద్ద ప్రజాస్వామిక దేశమని, గణతంత్ర రాజ్యాంగ వ్యవస్థను కలిగా ఉన్న భారతదేశం లో గడిచిన 75 సంవత్సరాలుగా ఎన్నికల నిర్వహణలో అనేక సంస్కరణలు వచ్చాయని, దేశంలోని 29 రాష్ట్రాలలో ఎన్నికల నిర్వహణ ప్రాంతీయ జాతీయ అనే రెండు విధాలుగా ఎన్నికలు నిర్వహించబడేది అని, నేడు ఒకే నేషన్ ఒకే ఎన్నిక అనే విధానాన్ని కేంద్రం ముందుకు తీసుకు వచ్చిందని, పార్లమెంటులో బిల్లు కూడా ప్రవేశపెట్టడం జరిగిందని దీనిపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని యువ ఓటర్లుగా ఒక విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవడంలో కట్టుబడి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ క్రమానికి రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ సంజీవ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ కర్ణాకర్, డాక్టర్. వీరస్వామి, డాక్టర్ శేషు, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చారి, డాక్టర్ ఆదిరెడ్డి, రాజ్యాంగానికి లోబడి ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం...ఆర్టిఐ చట్టానికి తూట్లు:

- అధికారి మారిన బోర్డులో పేరు మార్చని వైనం.
- కార్యాలయంలో పనిచేసే అధికారుల పేర్లు అడిగితే చెప్పని సిబ్బంది.
- నిబంధనలు పాటించని పంచాయతీరాజ్ విభాగం.




తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 20, (వుదయం ప్రతినిధి): సామాన్య ప్రజలకు వజ్రాయుధంలాంటి సమాచార హక్కు చట్టంపై పంచాయతీరాజ్ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. నల్లగొండ జిల్లా, పంచాయతీరాజ్ విభాగం – నకిరేకల్, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ కార్యాలయంలో కొన్ని సంవత్సరాల క్రితం బదిలీ అయిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి శంకర్ బాబు పేరును ఆర్టిఐ నేమ్ బోర్డులో అప్పిలేట్ అధికారిగా నేటికీ కొనసాగుతూనే ఉన్నట్లు ఉన్నది. ప్రస్తుతం ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొండయ్య పేరును ఆర్టిఐ నేమ్ బోర్డులో చేర్చక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీక. ఇలాంటి తప్పుడు సమాచారంతో ఆర్టీఐ యాక్టివిస్టులను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. అంతేకాదు ఈ కార్యాలానికి సంబంధించిన సమాచారం అడిగిన, కార్యాలయంలో పనిచేసే అధికారుల పేర్లు అడిగినా తమకు తెలియదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్న సిబ్బంది. సమాచారం ఇవ్వక పోవడానికి అసలు కారణం.. కాంట్రాక్టర్లు చేయని పనులను చేసినట్లుగా ఎంబి రికార్డులు చేస్తున్న విషయాలు బయటకు వస్తాయనే ఉద్దేశంతో సమాచారం ఇస్తలేరనే అనుమానాలు కలుగక మానవు. అందుకే ఆర్టిఐ నేమ్ బోర్డులో అప్పిలేట్ అధికారి తప్పుడు సమాచారం, అడిగినవారికి అధికారుల పేర్లు చెప్పకపోవడం వంటి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న ఉపకార్య నిర్వహణ ఇంజనీర్ కార్యాలయం, నకిరేకల్ (పంచాయతీరాజ్ విభాగం) వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**బోర్డులో అధికారుల పేర్లు తప్పనిసరి...**

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించే బోర్డులు ఏర్పాటు చేయాలని, తప్పుడు సమాచారం లేకుండా ఉండాలని చట్టం సూచిస్తుంది. చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అధికారుల పేర్లు, హోదాను తెలిపే బోర్డులను ప్రజల అవగాహన కోసం ప్రదర్శించాలని చట్టం చెబుతుంది.

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు...**

సమాచార కమిషన్ ఆదేశాల ప్రకారం సంబంధిత శాఖల అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయడంలో విఫలమైతే పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ లేదా సంబంధిత అధికారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# వాణిజ్య విస్తరణకు భరోసా

## ఆలోచన ఉన్న వారికి ఆర్థిక భరోసా మంత్రి వాసంశెట్టి సుభాష్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిసెంబర్20(వుదయం ప్రతినిధి): బోడపాటి వరప్రసాద్ రామచంద్రపురం డిసెంబర్ 20 : జీవితంలో స్వయం ఉపాధి ద్వారా ఉన్నతంగా స్థిరపడాలనుకునే నిరుద్యోగ యువతీ,యువకులకు ఇది ఒక శుభవార్త. మీరు పారిశ్రామిక వేత్త కావాలను కుంటున్నారా...మీ కాళ్ళపై మీరు నిలబడి స్వయం ఉపాధి దిశగా ఆలోచన చేస్తున్నారా..ఆలోచన ఉండి.. ఆచరణలో ముందు కెళ్లలేక పోతున్నారా...ఆర్థికంగా ఉండి.. ఎలా ముందుకు వెళ్లాలి అని ఆలోచిస్తున్నారా..భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడాలనుకుంటున్నారా.. అయితే ఈ సదవకాశం మీకోసమే. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని నిర్మూలించి, స్వయం ఉపాధి ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు స్వర్ణాంధ్ర సృష్టికర్త, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నడుం బిగించారు. కోనసీమ జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని, వాణిజ్య కేంద్రంగా (బిజినెస్ హబ్)గా మార్చేందుకు శ్రీకారం చుట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ప్రణాళికలు రూపొందించి అమలుకు సన్నద్ధం అయ్యారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ద్వారా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలనే సదుద్దేశంతో ఈనెల 22 న ఉదయం 9 గంటలకు రామచంద్రపురం లోని వి ఎస్ ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో, కెరీర్ గైడెన్స్ అందించే అనుభవజ్ఞులైన నిపుణులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. సుమారు 1020 లాభసాటి ఎం ఎస్ ఎం ఈ స్కీములను గుర్తించి మీకు ఇష్టమైన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు సహకరించేలా ఏర్పాట్లు చేశారు. పేపర్ వర్క్ నుంచి.. బ్యాంకులో రుణం పొందే వరకు 10 టీములు మీకు సహకరిస్తాయి. స్వర్ణాంధ్ర విజన్ – 2047 లక్ష్యంగా ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను అందించాలనే ఉన్నతాశయంతో స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ఇన్ కోనసీమ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ఏర్పాటుచేసిన ఈ అవగాహన సదస్సులో ఉత్సాహవంతులైన వారు పాల్గొని మీకు ఇష్టమైన పరిశ్రమను ఎన్నిక చేసుకుంటే వాటి కార్యాచరణ, అమలు, పరిశ్రమల స్థాపన జరిగే వరకు మంత్రి సుభాష్ ఏర్పాటుచేసిన 10 టీములు మీకు సహకరిస్తూ ముందుకు నడిపిస్తారు. ఈ సేవలన్ని ఉచితంగానే అందిస్తామని మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రకటించారు. ఈ గొప్ప అవకాశంను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న ఉత్సాహవంతులైన నిరుద్యోగులు, వితంతువులు వినియోగించుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోనసీమ ప్రజలను కోరారు. ఈ అవగాహన సదస్సు నిరుద్యోగులను యువతీ యువకులకు దిశా నిర్దేశం కాగలదని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే 128 మంది వితంతువులు స్వయం ఉపాధి పొందేందుకు ముందుకు రాగా దానికి సంబంధించిన ప్రక్రియ చేస్తున్నామని మంత్రి సుభాష్ వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసి నిరుద్యోగ నిర్మూలన కృషి చేస్తున్నామన్నారు

# సుంకరి శ్రీను-చైతన్య దంపతుల సహకారం మరువలేనిది

- –పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ ల పంపిణీ
- – పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి
- –జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి





పెద్దవంగర, డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి):సుంకరి శ్రీను చైతన్య దంపతుల సహకారం మరువలేనిదని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దవంగర నివాసి, హైదరాబాద్ వెల్త్ మేనేజ్మెంట్ సర్వీసెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి శ్రీను–చైతన్య దంపతుల కూతురు ఖుషి మొదటి పుట్టినరోజు ను పురస్కరించుకుని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 75 వేల విలువచేసే ఆల్ ఇన్ వన్ లు, పరీక్ష సామాగ్రి, స్నాక్స్ అందజేశారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీఈవో, ఎంపీడీవో వేణుమాధవ్ తో కలిసి మాట్లాడారు. శ్రీను తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయం అన్నారు. పదో తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతుల నిర్వహణలో ఉదయం, సాయంత్రం వేళల్లో అల్పాహారం విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. గతంలో అల్పాహారం అందించడానికి ప్రభుత్వం తోపాటు, దాతలు కూడా ముందుకు వచ్చే వారు. కానీ ఈ సారి ప్రభుత్వం అల్పాహారం పై స్పష్టత ఇవ్వకపోవడంతో విద్యార్థులు అర్ధాకలితో చదువుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న దాత శ్రీను పది వార్షిక పరీక్షల వరకు సాయంత్రం స్నాక్ అందించడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. పూర్వ విద్యార్థులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా, నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని, ఇతరులకు తమకు తోచిన రీతిలో సేవలందించాలని సూచించారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.

**పది లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం..**

ఈ విద్యా సంవత్సరంలో పది ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రతిరోజూ వెక్ అప్ కాల్స్ చేస్తూ, తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను చదివించాలన్నారు. 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు అందించే సూచనలు పాటిస్తే తప్పనిసరిగా వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో తొర్రూరు విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు ముద్దసాని సురేష్, గద్దల ఉప్పలయ్య, సుంకరి అంజయ్య, కుటుంబ సభ్యులు సుంకరి నర్సమ్మ, యాకయ్య, శైలజ, జయమ్మ, కృష్ణస్వామి, ప్రభాస్, నవీన్, శోభ, వెన్నెల, చిలుక సరోజ, సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిసెంబర్20(వుదయం ప్రతినిధి): , బోడపాటి వర ప్రసాద్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ సాను క్యాబినెట్ పదవి నుండి వెంటనే తొలగించాలని బి . సి నాయకుడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన వెంకటరమణ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొడ్డపాటి సురేష్ కుమార్ లు రామచంద్రపురంలో ఎస్సీ, బీసీ న్యాయవాదులు న్యాయదేవత విగ్రహం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై మనువాద మతోన్మాద కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్లో ఎగతాళిగా అహంకారపూరితంగా మాట్లాడడం దుర్మార్గమైన , దారుణమైన చర్య అని అన్నారు. అంబేద్కర్ ని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడం అని అన్నారు .పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని ఈ విధంగా కించపరచడం అవమానపరచడం చాలా దురదృష్టకరమని వారన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ నుండి అమిత్ షా ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాలికి చిట్టిబాబు, కప్పల గోవిందరాజులు ,రవి కిరణ్ ,శెట్టి రామ్మూర్తి, నేలపాటి వీరభద్రరావు ,దొమ్మలపాటి సత్యనారాయణ , ఇంత పూర్ణ చంద్ర సుకుమారన్, సాధే నారాయణరావు, రాజకుమారి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పలివెల సత్యనారాయణ పాల్గొన్నారు

# అతివలకు భరోసా !




లక్షెట్టిపేట డిసెంబర్ 20( వుదయం ప్రతినిధి):- :రామగుండము సిపి శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం మంచిర్యాల జిల్లా షి టీమ్, మంచిర్యాల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల ప్రకారం మహిళా సాధికారక హబ్ వారు కలిసి సంయుక్తంగా మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్సియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాలుర లక్షెట్టిపెట్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా షి టీమ్ సిబ్బంది మాట్లాడుతూ....జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి ఎస్ ఏ ఎఫ్ ఈ అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్,సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని మహిళలు,బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసులు ద్వారా విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుంది అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం లో మహిళా సాధికారక హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక, ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక , భేటీ బచావో– భేటీ పడావో పథకం, పిసిపిఎన్ డీ టీ యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధరణ చట్టం) లింగ వివక్షత లింగ సమానత్వం. బాల్యవివాహాల నిరోధక చట్టం, , హెల్ప్ లైన్ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, పోక్సో ఆక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమృదియోజనా,మిషన్ వాత్సల్య, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి , మహిళా సాధికారత,మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి,కళాశాల ప్రిన్సిపాల్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారి గోపాల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



ఎల్కతుర్తి డిసెంబర్ 20(వుదయం ప్రతి నిది) ఎల్కతుర్తి మండలం లని గోపాల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని.. హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య గారు ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపాల్ పూర్ ని సందర్శించడం జరిగినది. ఈ సందర్భంలో ఇప్పటికే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోపాల్ పూర్ 2 సార్లు %చీూూూ% కు ఎంపిక జరిగిందని తెలుసుకొని మెడికల్ ఆఫీసర్ కు డిఎంహెచ్ఓ గారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. అలాగే మెడికల్ ఆఫీసర్ గారిని ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్ర%శీ%గా ఉంచాలని పంచాయత్ సెక్రటరీ గారి సహకారం తో ఆవరణలో ఉన్న గడ్డి మరియు అవసరం లేని మొక్కలను తొలగించాలని సూచించడం జరిగింది. తదుపరి ల్యాబ్, ఫార్మసీ, వార్డు రూవ్స్, థియేటర్ ను పరిశీలించడం జరిగినది. అక్కడికి వచ్చిన పేషెంట్స్ తో మాట్లాడి సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకొని కొందరికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గారు మాట్లాడుతూ హైపర్ టెన్షన్ 1800 మంది, డయాబెటిస్ 575 మంది మొత్తం దాదాపుగా 2500 మంది వ్యాధిగ్రస్తులకు వైద్య చికిత్స లు ఉచితంగా అందిస్తున్నామని ఇంకా కూడా ప్రభుత్వం అందించే వైద్య సౌకర్యాలను అందుకోవాలని డిఎంహెచ్ఓ గారు సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయేందర్ రెడ్డి, అయూష్ మెడికల్ ఆఫీసర్ ఈశ్వర్, ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

# యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేత



%జన్నారం,డిసెంబర్ 20(వుదయం విలేఖరి) మండలంలోని తిమ్మాపూర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన యువతికి ఆ గ్రామ యువకులు ఆర్థిక సహాయం అందజేశారు.

ఆ గ్రామానికి చెందిన పద్మ–భూమేష్ కూతురు వివాహము నిశ్చయమైంది. పెరుగు మల్లికార్జున్, కూకటికారి శంకర్,మాజీ ఎంపీటీసీ దర్శనాల వెంకటస్వామి గ్రామ పెద్దలు పెరుగు లింగన్న చేతులమీదగా కుటుంబానికి ఐదు వేలు రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతి వివాహానికి దాతలు ముందుకు వచ్చి కుటుంబానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు నాడెం శ్రీనివాస్, కావెరా శివాజీ,కూకటికారు గంగాధర్,వేముల నాగేష్,రత్నం,రాజమౌళి,గోల్కొండ రాజన్న,వెంకట్, దేవా పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారించండి



హైదరాబాద్, డిసెంబర్20వుదయం (ప్రతినిధి): రాష్ట్రం లో గత పది రోజు ల నుండి విధుల భహిష్కరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్న చౌక్ దగ్గర న్యాయమైన సమస్య లపై ధర్న చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు సమస్య లు పరిష్కారం చెయ్యలని తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాద్య నాగేశ్వరరావు డిమాండ్ చేసారు.సమగ్ర శిక్ష ఉద్యోగులుగత పన్నెండు సంవత్సరాలనుంచి చాలి చాలాని వేతనాలతో పనిచేస్తున్నారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తీవ్రమైన శ్రమ దోపిడీకి గురౌతున్నారనీ అన్నారు,మానసిక వత్తడికి గురి అవుతూ చాలి చాలాని వేతనాలతో కుటుంబం పోషణ భారంగా మారి తీవ్రమైన ఆర్దిక ఇబ్బందులకు గురై ఆర్ధికంగా అప్పులపాలై జీవితం లో ఎన్నో కోల్పోవడం జరిగిందని,ఎప్పటికైనా ఉద్యోగం రెగ్యులర్ అవుతుందేమో అని ఆశ తో జీవిస్తున్నారని, ప్రభుత్వం ఉ ద్యోగులపై కనికరం లేకుండా శ్రమదోపిడి చేస్తుందనీ ఇంకా చాలా మంది ఉద్యోగులు మానసికముగా కృంగిపోయి హృదయ సంబంధిత వ్యాదుతో మరణించడం జరిగింది అని, ప్రతిరోజు పాఠశాల సందర్శణ చేసే సమయంలో యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని,వారి కుటుంబాలకు కనీసం పలకరించే నాధుడే లేడు అని ప్రభుత్వం నుండి చిల్లిగవ్వకూడా అందడం లేదు అని వాపోయారు, చనిపోయిన కుటుంబాల లో అర్హత కలిగిన కుటుంబ సభ్యులకు జాబ్ ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం అని సుప్రీం కోర్టు తీర్పు ఉ న్న వాటిని అమలు చెయలి, విద్యాశాఖ లో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనంచేసి వారిని రెగ్యులర్ చెయ్యాలి,సుధుర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయ ప్రాయసాలతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు జిల్లా లో మరియు ఇతర జిల్లాల్లో ఖాళీగా ఉన్న చోట బదిలీలు చెపట్టలని,ప్రభుత్వ నియామకాల్లో వెటేజ్ ఇవ్వాలి,

ప్రతిఒక్క ఉద్యోగికి హెల్త్ కార్డులు మాంజూరు చెయ్యాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో పుల్లారావు,రాంబాబు పాల్గొన్నారు .

# సిఎం కప్ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన శ్రీ నాగభూషణ విద్యార్థులు






బాసర డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) సిఎం కప్ పోటీల్లో భాగంగా ఇటీవల నిర్మల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో యోగ సబ్ జూనియర్ విభాగంలో డి. అవినాష్ ఫస్ట్ ప్లేస్ రిథమిక్ సింగిల్ గోల్డ్ మోడల్ ఏం.చరణ్. 1%ర్% ప్లేస్ ఆర్టిస్టిక్ సింగిల్ యువరాజ్ ఆర్టిస్టిక్ సింగల్ లో సెకండ్ ప్లేస్ రితేష్ 2%అ౦% ప్లేస్ సి హెచ్.అవంతి రిథమిక సెకండ్ ప్లేస్ జూనియర్ విభాగంలో బి.సాయి ట్రెడిషనల్ లో 1%ర్% ప్లేస్ గోల్డ్ మెడల్ డబ్ల్యూ.సందేశ్ సెకండ్ ప్లేస్ జే.అనిల్ రిథమిక సెకండ్ ప్లేస్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు శ్రీ నాగభూషణ విద్యాలయం ప్రిన్సిపాల్ బాబురావు సార్ యోగ మాస్టర్ మల్లేష్ తెలిపారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పరుగు పందెంలో 200 మీటర్ల దూరంలో ఆర్. శ్రీనివాస్ 3 వ స్థానంలో, 400 మీటర్ల దూరంలో దగే రాజ్ 2 వ స్థానంలో, శిందే స్నేహ కబడ్డీ స్టేట్ లెవెల్ చాంపియన్ షిప్ కి ఎంపిక కావడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ సులోచన మరియు ఉపాధ్యాయులు, యోగ మాస్టర్ మల్లేష్, మరియు పీఈటీ నవీన్ లు ప్రత్యేకంగా అభినందించారు.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



బాసర డిసెంబర్ 20 ( వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం రోజున కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారు ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికి వీరి మనుమడు శ్రీ రామ దేవద్ర్ రెడ్డి కి ఆలయ స్థానచార్యుల చే అమ్మవారి సన్నిధిలో అక్షర శ్రీకారం నిర్వహింపచేసినారు అనంతరం అమ్మవారి గర్భాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు కుంకుమార్చన నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనము చేసి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో గారు

పోలీస్ సిబ్బంది దేవస్థాన వైదిక పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

## బిసి సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్





సంగెం డిసెంబర్20(వుదయం ప్రతినిధి): చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని సంగెం మండల బీసీ సంఘం అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చిన్నపాక సుశీల యాకయ్య, చిన్న పక్క రాజు స్మారకార్థంగా వారి కుటుంబ సభ్యులు చిన్నపాక చంద్రకళ రాములు ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ షటిల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. అలాగే క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం ఈ టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి పొందిన వేల్పుల అఖిల్ యాదవ్, వర్కాల ప్రదీప్ టీం రెండోవ బహుమతి కొల్కనూరి రాజు భాష బోయిన మణికంఠ టీమును అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బోకే అందజేశారు. సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు అనిల్ యాదవ్ మాట్లాడుతూ మృతుల జ్ఞాపకార్థంగా క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తల్లితండ్రులు కూడా పిల్లలను కేవలం చదువులకే అంకితం చేస్తున్నారని, పిల్లలను క్రీడారంగల్లో కూడా రాణింపజేస్తే ఉద్యోగం, ఉపాధి వస్తాయన్నారు. చదువకే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. క్రీడల్లో కూడా విద్యార్థులకు గుర్తింపు వస్తుందని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పోటీ తత్వం అనేది విద్యార్థుల్లో ఉండాలని సూచించారు. క్రీడల పట్ల దృష్టి పెట్టేందుకు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు ఆయా రంగంలో కూడా విద్యార్థులు రాణించాలని కోరారు. ఈ క్రీడా పోటీలు విజయవంతం కావడం కోసం కృషి చేసిన చిన్నపక రాకేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు శారద సంపత్, మదినేని రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దెబ్బేట సారంగపాణి, బీసీ నాయకులు దబ్బేట రాజు, నాయకులు, మహిళలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేయాలి

## .సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కు మద్దతు




పెద్దవంగర, డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి):జిల్లా కేంద్రం లో గత 12 రోజులు గా తమ న్యాయమైన డిమాండ్స్ తీర్చాలని నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు టీపీటీఫ్ మండల శాఖ తరుపున మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా టీపీటీఫ్ నాయకులు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్ట్ ఆదేశాల ను అమలు చేయకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు... సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, విద్యా రంగం లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నా కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్యక్రమం లో టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిల్లర్ సోమారపు ఐలయ్య, జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి వొళ్ళాల శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, సంతోష్, నిరంజన్, రమాదేవి, కరుణ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



వెల్దండ 20 డిసెంబర్ (వుద యం ప్రతినిధి) కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అను చిన్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి అమిత్ షా డౌన్ డౌన్ అని నినాదాలు ఇచ్చారు అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అమీషా దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు కార్యక్రమంలో , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, నారాయణ, పుల్లయ్య, భరత్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసిందికే సీఎం కప్ పోటీలు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కల్వకుర్తి డిసెంబర్ 20 (వుద యం ప్రతినిధి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్రంలో సీఎం క పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదిగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నార ఉమ్మడి జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ గా, బాబు లాల్ సెక్రటరీ మరియు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,,, పర్వత రెడ్డి, వెల్దండ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,, మ ట్ట వెంకటయ్య గౌడ్,, రమాకాంత్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఇరుముడితో శబరి కి బయలుదేరిన చల్లూరు స్వాములు.



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం చల్లూరు గ్రామం నుండి శుక్రవారం అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరారు. అయ్యప్ప స్వాములు సత్యనారాయణ గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, సామల రమేష్ గురుస్వామి. బొంత సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరి యాత్ర కు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ఇరుముడి కట్టుకొని ప్రదర్శనగా స్వామివారి నామస్మరణతో ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు.

# వ్యవసాయ విత్తనాలు, పురుగుమందుల, చట్టాల పై డీలర్ల అవగాహన కలిగి ఉండాలి,

## డిప్లమో కోర్సులో నేర్చుకున్న పరిజ్ఞానం రైతులకు ఉపయోగపడేలా కృషి చేయాలి

## డిప్లొమా కొర్సులు పూర్తి చేసిన డీలర్లకు అభినందనలు

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ డిసెంబర్20 (వుదయం ప్రతినిధి)శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో దేశీ శిక్షణలో భాగంగా డిప్లోమా కోర్సు పూర్తి చేసుకున్న 79 మంది విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ..... డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్– దేశీ' పేరుతో అందించే ఈ కోర్సు కాల వ్యవధి ఒక ఏడాది. కేవలం డీలర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన కోర్సుకు. పంటలకు ఉపయోగించే ఎరువులు, చీడపీడల నివారణకు వాడే పురుగుమందులకు ప్రామాణికం ఏంటి, ఏ ప్రాతిపదికన వాటిని వినియోగించాలి, విక్రయించే డీలర్లకూ ఈ విషయంలో పూర్తి అవగాహన లేని పరిస్థితి. వీటన్నింటికి పరిష్కారంగా దిశగా దేశీ కోర్సు అందుబాటులో ఉందన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయించే డీలర్లకు వాటి అవసరం, వినియోగంపై శాస్త్రీయమైన అవగాహన కల్పించే లక్ష్యంతో డిప్లొమా కోర్సును కేంద్ర వ్యవసాయ శాఖ అందిస్తుందన్నారు. శిక్షణలో ముందుగా నేల రకాలు, వాటి స్వభావం, భూ సంరక్షణ వంటి అంశాలను డీలర్లకు వివరిస్తారు. సేంద్రీయ వ్యవసాయం గురించి అవగాహన కల్పిస్తారు. పరిశోధన కేంద్రాలు, ప్రయోగశాలలు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లి డీలర్లకు శిక్షణ ఇస్తారన్నారు. రసాయనాల వాడకం వల్ల తలెత్తే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరిస్తారని తెలిపినారు . జిల్లాలో ఇప్పటి వరకూ 79 మంది డీలర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. కోర్సు వ్యయంలో సగం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా మిగతాది డీలర్లు భరించాల్సి ఉంటుంది. ఈ శిక్షణ వల్ల తమకు ఎంతగానో ప్రయోజనం ఉందని డీలర్లు చెబుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు చెప్పే విషయాలు అనుసరించటానికి అనువుగా ఉండటంతో తమ వద్దకు వచ్చే రైతులకు వివరిస్తామంటున్నారు. శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టా పొందిన డీలర్లను జిల్లా కలెక్టర్ అభినందించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 446 ఎరువుల డీలర్లు మరియు 556 పురుగుమందుల డీలర్లు ఉన్నారని తెలిపారు. విత్తనాల డీలర్లు రైతులతో అవినాభావ సంబంధాలు కలిగి ఉండి, రైతులకు ప్రయోజనాలు చేకూరేలా ఎరువు మందుల వాడకం, విత్తనాలు నూతన వ్యవసాయ వద్ధతులపై స్థానికంగా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, రైతులు వ్యవసాయంలో అధిక లాభాలు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగదీష్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు డిప్లమా కోర్సులు పూర్తి చేసుకున్న డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై అక్రమ కేసులు అప్రజాస్వామ్యం

## సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : కేటీఆర్ పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిన కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం బనాయించడం తీవ్ర ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శు క్రవారం రాజపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ అభివృద్ధికి హైదరాబాద్ క్రీడల అభివృద్ధికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన కేటీఆర్ పై కేసు నమోదు తీవ్రంగాహేయమైన చర్య అన్నారు. సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుడు ధర్మారెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజా నిధుల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఇన్నారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20( వుదయం ):ఉమ్మడి కరీంనగర్, మెదక్, ని జామాబాద్, ఆదిలాబాద్ ఎన్నికల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ అధికార అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్ కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ కోరారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి స్వయంకృషితో చదువుకుని ఉపాధ్యాయునిగా 1987 లో ప్రవేశించి ఉపాధ్యాయ సంఘంలో మండలస్థాయి నుండి జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో 37 సంవత్సరములు నాయకులు పని చేసిన అనుభవం తో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి సమాజ హితం కోసం స్వచ్ఛంద కార్యక్రమలు చేసి నేడు పాత పెన్షన్ సాధన,ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకు నిబద్ధత తో పోటీ చేస్తున్న ఇన్నారెడ్డి గారిని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బోగ శ్రీనివాస్, జనార్దన్, వంశీ,బండారి సతీశ్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## రాజగోపుర నిర్మాణ పనులను పరిశీలించిన దేవాదయ శాఖ అధికారులు



మేళ్ళచెరువు /హుజూర్నగర్ డిసెంబర్ 20 (ఉదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు దక్షిణ వైపు నిర్మాణం జరుగుతున్న 5వంతస్తుల రాజగోపురం కట్టుబడి పూర్తి అయిన సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పరిశీలించడం జరిగింది. దేవాదాయశాఖ అధికారులు ఇచ్చిన గ్రాఫ్ ప్రకారం అంతా సక్రమంగానే ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. వెంటనే ప్లాస్టింగ్ మొదలు పెట్టాలని, వీలైనంత తొందరగా రాజగోపురం పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోదేవాదాయశాఖ డి.ఈ రాజేశ్వరరావు, అసిస్టెంట్ స్తపతి దామోదరాచారి, ఏ.ఈ కిరణ్ కుమార్, ఆలయ ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, కాంట్రాక్టర్ వీరబాబు ఆలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డిఎం కు విశేష స్పందన



నిర్మల్, డిసెంబర్ 20 (ఉదయం ప్రతినిధి) శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ డిఎం కు విశేష స్పందన లభించినట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ తిండి మండల కేంద్రానికి అదనపు బస్సు, ఖానాపూర్ నుండి హైదరాబాదుకు బస్సు, భైంసా కు సెమి డీలక్స్ బస్సు నడపాలని,కిన్వత్ కు బస్సు నడపాలని, సింగపూర్, రాజు రాకు బస్సును పునః ప్రారంభించాలని, నిర్మల్ నుండి హైదరాబాదుకు మరో ఎక్స్ప్రెస్ బస్సు నడపాలని పలువురు ప్రయాణికులు ఫోన్ ద్వారా కోరారని త్వరలోనే ఆయా రూట్లకు త్వరలోనే బస్సులు నడుపుతామని తెలిపారు.

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం



ధర్మపురి డిసెంబర్ 20(ఉదయం విలేకరి):మండలంలోని బుర్గుపల్లె గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే కుంటల సత్తన్న జయ కుమార్తె ఆర్తి వివాహం శుక్రవారం జరుగగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి మండల నాయకులు తీసుకెళ్లగా వెంటనే స్పందించి10 వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని మండల నాయకులు జక్కు. రవీందర్,వేము ల రాజేష్,చిలుముల.లక్ష్మణ్, అప్పం.తిరుపతి ద్వారా అందజే శారు.

## అమిత్ షాను తక్షణమే భర్తరఫ్ చేయాలి



ఎండపల్లి, డిసెంబర్ 20 (ఉదయం విలేఖరి): పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను విమర్శించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా ను తక్షణమే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని ధర్మపురి నియోజకవర్గ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దూడ భూమయ్య ప్రధాన కార్యదర్శి బోయిని మధులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను నిండు సభలో హేళనగా మాట్లాడడం బిజెపి పార్టీ సిద్ధాంతాలకు నిదర్శనమని తక్షణమే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బడుగు బలహీన వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసీలో ప్రయాణికుల మర్యాద దినోత్సవం..



నిర్మల్, డిసెంబర్ 20 (ఉదయం ప్రతినిధి) శుక్రవారం డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీలో ప్రయాణికుల మర్యాద దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

నిర్మల్ బస్టాండ్ లో స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి,కంట్రోలర్లు దెగాం భాస్కర్,జి.ఆర్.రెడ్డి,భోజగౌడ్,సిస్టమ్ ఇంచార్జ్ టి. వి.రమణ బస్ పాస్ గంగన్న బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు పుష్పాలను అందచేస్తూ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నందులకు శుభాకాంక్షలు తెలిపారు. బస్సులలోకి ఆహ్వానం పలికారు. వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం,సుఖవంతం,శుభప్రదం. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని,ఆర్టీసీ ప్రవేశ పెట్టిన గమ్యం ఆప్ ను సద్వినియోగ పరచుకోవాలని,పెళ్లిళ్లకు విహారయాత్రలకు అద్దెప్రాతిపదికన బస్సులను వినియోగించికోవాలని,అలాగే ఈ నెల 31 వరకు ఏ.సి.బస్సుల్లో ప్రయాణించేవారికి 10% రాయితీని సద్వినియోగపరచుకోవాలని ప్రయాణికులకు వారు తెలిపారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి.

### జిల్లా నోడల్ ఆఫీసర్ సాయి శ్రీధర్.



నర్సంపేట డిసెంబర్20(ఉదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం లోని ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ను జిల్లా నోడల్ అధికారి సాయి శ్రీధర్ సందర్శించినారు.తను మాట్లాడుతూ ఫిబ్రవరి 3 వ తేదీ నుండి 22 వరకు జరిగే ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ను ఎలాంటి అవకతవకలు జరాగకుండా నిర్వహించాలని ప్రాక్టికల్ ల్యాబ్స్ ను క్లాస్ రూమ్స్ ను తనిఖీ చేసి ప్రాక్టీల్ ఎగ్జామ్స్ కు సరిపడ ల్యాబ్ పరికరాలను అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కి అందరూ విద్యార్థులు ప్రిపేర్ కావాలని నీట్ గా రికార్డ్స్ రాయాలన్నారు. రికార్డ్స్ లేకుండా ఎగ్జామ్స్ కి అనుమతించడం జరగదన్నారు. ఎవరైతే ప్రాక్టికల్స్ కు హాజరు కారో వాళ్ళు ప్రాక్టికల్స్ లలో ఫెయిల్ అయినట్లేనని ప్రతి విద్యార్థి ప్రాక్టికల్స్ మంచిగా చేసి మంచి మార్కులు సాధిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. తర్వాత లెక్చరర్స్ తో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాక్టికల్స్ లలో పాల్గొని మంచి మార్కులు సాధించేలా వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఛైర్మన్ అండ్ ప్రిన్సిపాల్ కొయ్యాడి సనత్ కుమార్, కళాశాల డైరెక్టర్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, లయన్ ప్రవీణ్ , నూనవత్ రమేష, బోడ వెంకన్న, నునావత్ రమేష్ వరంగంటి సందీప్ శ్వేత , శాతరాసి కుమార్, బాదావత్ దేవ్ సింగ్, జరుపుల సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




నిర్మల్, డిసెంబర్ 20 (ఉదయం ప్రతినిధి) నిర్మల్ పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలుఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన,సాంస్కృతిక పండుగ అని అన్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఎస్పి అవినాష్ కుమార్, డిఎస్పీ గంగారెడ్డి, ఏ ఓ యూనిస్ అలి, ఇన్స్పెక్టర్ లు నవీన్ కుమార్,నైలు, సైదా రావు, రామ కృష్ణ , మల్లేష్, కృష్ణ, రమణ రావు

ఆర్ ఐ లు రాం నిరంజన్ రావు, రమేష్, రామ కృష్ణ, ఎస్ఐ లు ప్రదీప్, నరేష్, లింబాద్రి, సందీప్ కె, గోపి, శ్రీకాంత్, సందీప్ ఏ, సాయి కుమార్, సాయి కిరణ్, అశోక్, సాగర్, ఆర్ ఎస్ఐ లు వినోద్, రవి కుమార్, రాజ శేఖర్, రవి ఎం ,

డిపిఒ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు విద్యార్థుల ఆలోచన శక్తిని పెంపొందిస్తాయి



నిర్మల్, డిసెంబర్ 20 (ఉదయం ప్రతినిధి) శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం నిర్మల్ పట్టణంలో జిల్లాస్థాయి ఉర్దూ గణిత ప్రతిభ పోటీ పరీక్షలను నిర్వహించినట్లు జిల్లా ఫోరం అధ్యక్షుడు చట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఏసీజీ సిద్ద పద్మ మాట్లాడుతూ పోటీ పరీక్షలు విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో టీఎంఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగుల రవి గౌడ్, బహదూర్ రాజేందర్, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పి.ఓ కి వినతి



కొత్తగూడ డిసెంబర్ 20(ఉదయం ప్రతినిధి ):మండల కేంద్రంలో శుక్రవారం రోజున "రైతు వేదిక " నందు నిర్వహించిన "గిరిజన ధర్బార్ " లో పాల్గొన్న ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా ఐఏఎస్ ఏటూరునాగారం గారికి ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" మండల అధ్యక్ష%ఉ%ప్రధాన కార్యదర్శి పూనేం సందీప్, మల్లెల సారయ్య లు కొత్తగూడ మండల%శీ% లొ ఉన్న ఆదివాసీ ప్రజల సమస్యల గురుంచి వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వం ఓటు నమోదు ఆన్లైన్ ధ్వారా నమోదు చేసుకోవడం ద్వారా మైదాన ప్రాంత%శీ% నుండి విచ్చలవిడిగా గిరిజనేతరులు ఏజెన్సీ లొ ఓటు హక్కు నమోదు చేసుకోవడం జరిగింది ఆలా చేయడం ఏజెన్సీ చట్టలకు విరుద్ధం కావున కొత్తగూడ మండలం లొ ఉన్న అన్ని గ్రామాలలో బి ఏల్ ఓ ,పేసా కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ పేద్దలతో విచారణ చెపట్టాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపిక లొ ఏజెన్సీ చట్టలను పరిగణలోకి తీసుకొని నీరు పేదలైన ఆదివాసీ లనే ఎంపిక చేయాలి.కొత్తగూడ మండల%శీ% పూర్తిగా ఏజెన్సీ మండలం కావున కొన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు నిర్మాణం, గ్రామాల్లో సైడ్ కాలువలుగ్రామ పంచాయితీ లకు నూతన భవనాలు నిర్మించాలి.అంగన్ వాడి పాఠశాలలొ గత కొన్ని సంవత్సరాలనుండి ఆయలు లేకపోవడం వాళ్ళ పిల్లలకు వంట చేసే విషయం లొ ఇబ్బంది అవుతుంది. ఖాళీలు ఉన్న చోట వెంటనే ఆయాలను నియమించాలి.మండల కేంద్రం లొ ఆదివాసీ రైతులు సాగు చేసుకుంటున్న పంట భూములకు గిరివికాసం పధకం లొ విద్యుత్ కనెక్షన్ , బోర్లు, ఆర్వో ఎఫ్ ఆర్ పట్టా కలిగిన రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలనీ, ఏజెన్సీ లొ నాణ్యమైన విద్య ని అందించాలని స్కూల్ లల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, ఐటీడీఏ స్కూల్స్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ఐటీడీఏ పీవో గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పూనేం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, ఈసం వెంకన్న, ఈసం స్వామి, ఈసం రంగా రావు పాల్గొన్నారు

# మార్చి 21నుండి పదో తరగతి పరీక్షలు

- పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సబ్జెక్టు ఉపాధ్యాయులు సన్నద్ధం చేయాలి
- వెనుకబడిన విద్యార్థులపై సబ్జెక్టు ఉపాధ్యాయులు, ప్రత్యేక తరగతుల ద్వారా ప్రత్యేక దృష్టిని పెట్టాలి
- పదో తరగతి పరీక్షలకు ఇంకా 95 రోజులే, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకండి -
- జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ డిసెంబర్ 20(ఉదయం ప్రతినిధి(పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సబ్జెక్ట్ టీచర్లు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం చెయ్యాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం సాయంత్రం పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పరీక్షల నిర్వహణకు ఎస్ఎస్సి బోర్డు, ప్రభుత్వం గురువారం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మార్చి 21వ తేదీ నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో సూచించారు.

పదవ తరగతి పరీక్షలకు ఇంకా దాదాపుగా 95 రోజులు మాత్రమే మిగిలి ఉందని,

ఇక విద్యార్థులు పరీక్షలు రాయడానికి చదువుపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా చొరవ చూపాలని ఆయన సూచించారు.

పరీక్షలు పూర్తి అయ్యే వరకు ప్రతీ సబ్జెక్టు ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతుల ద్వారా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయలకు డీఈఓ స్పష్టం చేశారు.రానున్న పదవ తరగతి ఫలితాల్లో నాగర్ కర్నూలు జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మాధ్యమాల 304 పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 10553 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని డిఇఓ తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్? 4వ తేదీ వరకు పదో తగగతి పరీక్షలు జరగనున్నాయని తెలిపారు.

ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయని డిఇఓ తెలిపారు.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్?**

| తేదీ | పరీక్ష | సమయం |
|---|---|---|
| 2025 మార్చి 21 | ఫస్ట్? లాంగ్వేజ్? | ఉదయం 9.30–12.30 |
| మార్చి 22 | సెకండ్? లాంగ్వేజ్? | ఉదయం 9.30–12.30 |
| మార్చి 24 | ఇంగ్లీష్ | ఉదయం 9.30–12.30 |
| మార్చి 26 | గణితం | ఉదయం 9.30–12.30 |
| మార్చి 28 | ఫిజిక్స్ | ఉదయం 9.30–11.00 |
| మార్చి29 | బయాలజీ | ఉదయం 9.30–11.00 |
| ఏప్రిల్? 2 | సోషల్? స్టడీస్? | ఉదయం 9.30–12.30 |



ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్–1 భాషా పరీక్ష, 4న ఒకేషనల్ కోర్సు పేపర్–2 భాషా పరీక్ష జరగనుందని డీఈవో రమేష్ కుమార్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఊషన్నపల్లి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ అమలును పరిశీలించిన లక్నో బృందం





పెద్దపల్లి జిల్లా: డిసెంబర్ 20 (ఉదయం) ప్రతినిధి:కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీలోని ఇంగ్లీష్ మీడియం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉత్తరప్రదేశ్ లోని లక్నోకు చెందిన దేవి సంస్థాన్ పెడగాజి విభాగానికి చెందిన బృందం సభ్యులు శుక్రవారం సందర్శించారు. శుక్రవారం వారు ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఫౌండేషనల్ లిటరసీ న్యూమరెసి (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. యూకేజీ నుంచి 5వ తరగతి వరకు మొత్తం ఆరు తరగతుల పిల్లల్లో భాషాంశాలతో పాటు గణిత ప్రక్రియలను పరీక్షించారు. పిల్లల చేత తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను చదివించారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలోని వివిధ అంశాలను పరీక్షించారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లలు తెలుగు, ఇంగ్లీష్ పాఠాలను చక్కగా చదవడంతోపాటు గణిత సమస్యలను అలవోకగా సాధించడంతో లక్నో బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. వారు పాఠశాల పిల్లల్ని, పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఉషన్నపల్లి పాఠశాల పిల్లలు తెలుగు, ఇంగ్లీష్ పాఠాలను బాగుగా, చక్కగా చదువుతున్నారని, గణిత సమస్యలు చక్కగా చేస్తున్నారని కానీ లక్నోలో మాత్రం ఫలితాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఊషన్నపల్లి పాఠశాల పిల్లల్ని, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లను వారు అభినందించారు. వారి వెంట వచ్చిన పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం షైక్, డిఆర్పి సంది సంపత్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్, డీఈఓ ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం విజయవంతంగా ముందుకు వెళ్తుందని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని కోరారు. ఊషన్నపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కమిట్మెంట్తో పని చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, బండారి స్రవంతిలు మహారాష్ట్ర లక్నోకు చెందిన దేవీ సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సంస్థ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం షైక్, డిఆర్పి సంధి సంపత్ రెడ్డి, లక్నోకు చెందిన దేవీ సంస్థాన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సయ్య ద్ మహమ్మద్ సలీం, ప్రవీణ్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, బండారి స్రవంతి, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తి చేయాలి

**చెరువులన్నింటిని నీటితో నింపడం ద్వారా మొదటి దశలో 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలి**
**రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**క్యాంపు కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష**



నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాలువలను మార్చిలోపు పూర్తిచేసి చెరువులన్నింటిని నీటితో నింపడం ద్వారా మొదటి దశలో 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. కెనాల్ పనులకు సంబంధించిన భూసేకరణకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 37 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, మరో 35 కోట్ల రూపాయలు వారం రోజుల్లో విడుదల చేయనున్నదని, అందువల్ల ఇంజనీరింగ్ అధికారులు కాలువల నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేయాలని, వెంటనే అన్ని చెరువులను నీటితో నింపి 50,000 ఎకరాలకు సాగునీరు అందించాలని ఆదేశించారు. కాగా ఉదయ్ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నకిరేకల్, మునుగోడు, నల్గొండ, తుంగతుర్తి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు పాగునీరు అందనున్న విషయం తెలిసిందే. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని,ఓటమి విజయానికి నాంది కావాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




నల్గొండ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి): క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని,ఓటమి విజయానికి నాంది కావాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్ఫూర్తినిచ్చారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ పి ఎల్ క్రికెట్ మ్యాచ్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని ,అందువల్ల ప్రతి ఒక్కరు బాగా కష్టపడి పని చేసి పైకి రావాలని పిలుపునిచ్చారు. ఎన్ జి కళాశాల మైదానాన్ని భవిష్యత్తులో అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. జిల్లా అభివృద్ధి లో భాగంగా ఎస్ఎల్ బిసీ కి 4000 కోట్ల రూపాయలను మంజూరు చేయించి టన్నెల్ తవ్వే మిషన్ బేరింగ్ ను అమెరికా నుండి తెప్పిస్తున్నామని, రెండు మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ద్వారా నీళ్లు నింపి నల్గొండ పట్టణం సమీపంలోని చర్లపల్లి వరకు మీరు ఇస్తామని తెలిపారు. ఎం జి యూనివర్సిటీలో రెండు కొత్త బ్లాక్ లు నిర్మిస్తున్నామని, ఐటి టవర్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, లతీఫ్ సాబ్ గుట్టను 107 కోట్ల రూపాయలతో టూరిజం కేంద్రంగా మార్చేందుకు టెండర్లు పిలవడం జరిగిందని, రాబోయే నాలుగేళ్లలో నల్గొండను బంగారు కొండగా చేస్తానని తెలిపారు. నల్గొండ పట్టణంలో ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ జామ్ ను నియంత్రించేందుకు ఉద్దేశించి చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రన్నర్స్ విన్నర్స్ కు ట్రోఫీలను అందజేశారు. కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో 200 మంది రక్తాన్ని దానం చేసినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూనే శారీరకంగా దృఢంగా ఉండాలని, ఆరోగ్యంతో పాటు ,చదువు పైన దృష్టి సారించాలని క్రీడాకారులతో కోరారు. గెలుపొందిన జట్లకు ఆమె అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ క్రీడలు మనిషి జీవితంలో అతి ముఖ్యమని, ఓడినవారు, గెలిచినవారిని స్ఫూర్తిగా తీసుకొని ఆటలాడాలని పిలుపునిచ్చారు .జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా మిషన్ పరివర్తన తీసుకురావడం జరిగిందని, దీనికి అందరు సహకరించాలని కోరారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మలమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ మాతా నగర్ లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు.

కోదాడ టౌన్ డిసెంబర్ 20(వుదయం) కోదాడ పట్టణంలోని మాతా నగర్ లో శుక్రవారం ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ సుందర్ రావు కుమారుడు మాదుగుల రాహుల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గయ్యపేట తెదేపా నాయకులు శ్రీరామ్ చిన్నబాబు, జయరాములు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు చూపిన బోధనలు క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమ, సదా అనుసరణీయమని వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుందర్ రావు,స్థానిక కౌన్సిలర్ షాబుద్దీన్, మామిడి రామారావు,గంధం పాండు,రాహుల్ గుండు,ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు నీళ్ల ట్యాంకు వితరణ



నాగర్ కర్నూల్ డిసెంబర్ 20(వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు విద్యార్థులకు నీటి అవసరాల నిమిత్తం 6వేల విలువ గల వాటర్ ట్యాంకును దాతలు వాస రాఘవేందర్,గంధం వెంకటేష్ అందజేసిన ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్ ను మండల విద్యాధికారి రఘునందన్ పాఠశాలప్రధానోపాధ్యాయులకు శుక్రవారంనాడుఅందజేశారు. ఈ కార్యక్రమాని క్లాస్మేట్ క్లబ్ జిల్లా బాధ్యులు గాడి సురేందర్, ప్రధానోపాధ్యాయురాలు మాలతి,ఉపాధ్యాయులు అరవింద్,జ్ఞానేశ్వర్,సుధాకర్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తల్లులు పిల్లలను శ్రద్ధతో చూసుకోవాలి

**అవగాహన కల్పిస్తున్న .డాక్టర్ శ్రావణ్ కుమార్**



శంకరపట్నం డిసెంబర్20(వుదయం ప్రతినిధి): కేశవపట్నం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఫ్రైడే సభ ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వైద్య అధికారి గొట్టే శ్రావణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్రవంతి, పిల్లల తల్లులతో వారు మాట్లాడుతూ తల్లులు పిల్లలను శ్రద్ధతో చూసుకోవాలని ఆకుకూరలతో పౌష్టికమైన ఆహారం అందించాలని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు గర్భిణీలకు ఇస్తున్న ప్రోటీన్స్, బాలమృతం, ఎగ్స్, పాలు, తీసుకోవాలని పిల్లలకు అక్షరాభ్యాసం అన్న ప్రసన్న, తల్లులకు శ్రీమంతం కార్యక్రమాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ చిత్ర, అంగన్వాడీ టీచర్లు సోనీ ,పద్మ, ఆశలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ఆస్తికోసం అత్తను వేధిస్తున్న కోడలు మరియు మనవడు



కమలాపూర్ డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) మండలంలోని కానిపర్తి గ్రామానికి చెందిన తోగూరి లక్ష్మీ అనే వృద్ధురాలు కమలాపూర్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తనకు సంబందించిన 35 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా అందులో నుండి 4 1/2 ఎకరాల భూమి తన పేరు మీద ఉంచుకొని మిగతా భూమి తన కొడుకు పేరు మీద చేయించడం జరిగింది అయితే కొద్దికాలం క్రితం లక్ష్మి కొడుకు పురుషోత్తం చనిపోయిన తర్వాత తన కోడలు ధనలక్ష్మి అత్తగారిని వేధింపులకు గురి చేస్తూ ఉందని వాపోయారు తన కొడుకు మరణానికి కూడా తనే కారణమైందని పత్రిక విలేకరులకు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు తన పేరు మీద వున్న నాలుగున్నర ఎకరాల భూమిని తన పేరు మీద ఎక్కించాలని వేధిస్తూ తనపై మానసికంగా భౌతికంగా దాడులు చేస్తుందని చెప్పారు కోడలితో ఎప్పటికైనా ప్రాణహాని ఉందని గమనించి నా మనవరాలు అయిన జెట్టి తులసి పేరుపైన మూడు ఎకరాల భూమిని బహుమానంగా చేయించాను అని చెప్పారు అప్పటినుండి నా కోడలు ధనలక్ష్మి మనవడు నాని గ్రామంలోని కొంతమంది పెద్దమనుషుల సంహకారంతో బాలరాజు ఒల్లాల శ్రీను మాజీ సర్పంచ్ రవి సదానందం అను వ్యక్తులతో నా యొక్క మనవరాలి పేరు మీద చేయించిన భూమిని వివాదాస్పదంగా మారుస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉన్నారు నా మనవరాలు హన్మకొండ సివిల్ కోర్టు ద్వారా పర్మినెంట్ ఆర్డర్ తీసుకున్నప్పటికీ గ్రామంలోని పైన పేర్కొన్న పెద్ద మనుషుల సహకారంతో నా భూమిలోని 200 కనీలు డోజర్ ట్రాక్టర్ తో ధ్వంసం చేసి నా యొక్క ఆస్తి నష్టపరిచారని చెప్పారు ఈ విషయంపై కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని పైన పేర్కొన్న నా కోడలు ధనలక్ష్మి మరియు మనవడు నాని గ్రామంలో ఉన్న పెద్ద మనుషులతో నాకు ప్రాణహాని ఉందని చెప్పారు వీరి నుండి మమ్మల్ని కాపాడాలని పోలీసులు మరియు ప్రభుత్వం వారు న్యాయం చేయాలని పత్రిక విలేకరుల ద్వారా వేడుకుంటున్నామని లక్ష్మి చెప్పారు

# షెడ్యూల్ కులాల వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలి

ములుగు, డిసెంబర్ (ఎ.ఎం.ఎస్): హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల విచారణ కమిషనర్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీం అక్తర్ కి గురువారం మెమోరండం సమర్పించారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మడికొండ అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షుడు ఎడబోయిన ప్రభాకర్, కార్యదర్శి జవ్వాజి కిషన్, కాలేశ్వర పు రాజేందర్, వెనమల్ల రమేష్, అంకేశ్వర కుమారస్వామి, మాల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా ముగిశాయి



పెద్దపల్లి జిల్లా, డిసెంబర్20(వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు, ఎమ్మార్వో ఎండి వకీల్ చేతులు మీదుగా కేక్ కట్ చేసి ప్రారంభించబడ్డాయి. ఈ సందర్భంగా, ఎమ్మార్వో ఎండి వకీల్, మాట్లాడుతూ... మత్తయి సువార్త 1:21 మరియు లూకా సువార్త 2:11 ను ఉటంకిస్తూ, "ఈ రోజు మీకొరకు రక్షకుడు పుట్టి ఉన్నాడు, ఆయన ప్రభువైన క్రీస్తు" అని పేర్కొన్నారు. ఆయన, క్రీస్తు ప్రేమ, శాంతి, దయాళుత్వం,మరియు సమాధానంతో ప్రజలందరికీ దీర్ఘశాంతి మరియు సద్గుణాలను చేకూర్చాలని కోరుతూ, కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, డి టి బి శంకర్ ఆర్ఐ ఎండి హజీమ్, ఆర్ ఐ, రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ రాజు, అన్వర్, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, కాడ అసిస్టెంట్ వెంకటేష్, మరియు పెద్దపల్లి జిల్లా క్రైస్తవ హక్కుల రక్షణ సమితి అధ్యక్షులు పాస్టర్ బెజ్జాల ప్రభాకర్, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు పాస్టర్ పల్లెర్ల రవి మరియు ట్రెజరర్ ఎర్ర ప్రకాష్ పాల్గొన్నారు. ఈ వేడుకలు ఆధ్యాత్మిక శాంతి మరియు ప్రేమ సందేశాలతో ముగిశాయి.

# అనంతగిరి వి బి కే ను విధుల నుంచి తొలగించాలి

**రాత్రి సమయంలో మీటింగ్ లు ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాడు..**
**లోన్ కావాలంటే ముడుపులు ఇవ్వాల్సిందే...లేకుంటే ఫైల్ ముందుకు కదలదు**
**మహిళ వి బి కే ను నియమించాలి...లేకుంటే కలెక్టరేట్ ముందు ధర్నా కు సైతం వెనకడాం..**



అనంతగిరి, వుదయం( డిసెంబర్ 20)వి.బి. కె.గా చలామణి అవుతు సంఘం బంధం సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండల కేంద్రం సంఘం సభ్యులు కోరారు. శుక్రవారం అనంతగిరి కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... అనంతగిరి గ్రామంలో గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ గా పనిచేస్తున్న గరిడేపల్లి నీరజ మొదట వి బి కే గా పనిచేశారు. రెండు ఉద్యోగాలు ఉండడంతో ఆమె ఎవరికీ తెలియకుండా తీర్మానం చేసి తన భర్త శ్రీనివాస్ ను వి బి కే గా చలామణి చేస్తున్నది. దీంతో వి బి కే గా గరిడేపల్లి శ్రీనివాస్ చాలమణి అవుతున్నారు. ఇష్టానుసారంగా రాత్రి సమయంలో మీటింగ్ లు ఏర్పాటు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమభావన సంఘంలో ఒక మహిళ చనిపోతే ఇన్సూరెన్స్ క్లెయిమ్ అడిగితే 6 నెలల నుండి తన చుట్టూ తిప్పించుకుంటున్నారని, సంబంధిత అధికారులకు చెప్పిన ఫలితం లేదని పేర్కొన్నారు. నెల వారి జీతం సైతం అతనే తీర్మానం చేసుకొని ఇస్తానుసారంగా డ్రా చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి మహిళలను ఇబ్బందులకు వ్యక్తి నీ తొలగించి మహిళ ను వి బి కే గా నియమించాలని డిమాండ్ చేశారు.

**పైసల్ ఇస్తేనే ఫైల్ ముందుకు లేకుంటే తిప్పలు తప్పవు...**

అనంతగిరి గ్రామంలోని సమభవన సంఘం -1 లో అనంతగిరి గ్రామానికి చెందిన గరిడేపల్లి.శ్రీనివాస్ రావు వి బి కే గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అతనికి నెల వారీగా జీతాన్ని సైతం చెల్లిస్తుంది. కానీ సంఘ సభ్యులు లోన్ తీసుకునే క్రమంలో ఒక్కో సంఘం నుంచి 2 నుంచి 3 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఒకవేళ సంఘం సభ్యులు డబ్బులు ఇవ్వకపోతే ఫైల్ ముందుకు కదలనివ్వకుండ సంఘం లోని మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంటున్నారు. స్త్రీ నిధి పొదుపు తీసుకునే సమయంలోనూ ఒక్కొక్క సభ్యురాలు నుంచి కనీసం 3 నుంచి 5 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. పైసా లేనిదే ఫైల్ ముందుకు కదలనివ్వకుండ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉదయం వేళలో సొంత వనులు...రాత్రి సమయంలో మీటింగ్ లు...**

అనంతగిరి గ్రామంలోని సమభవన సంఘం - 1 వి బి కే గా విధులు నిర్వహిస్తున్న గరిడేపల్లి.శ్రీనివాస రావు సంఘ బంధం నెలవారీ మీటింగ్ లను సైతం సరైన సమయంలో ఏర్పాటు చేయకుండా రాత్రి సమయంలో మీటింగ్ ను ఏర్పాటు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని సంఘ బంధం మహిళలు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో మీటింగ్ ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని అడిగితే మహిళలు అని చూడకుండా దుర్భాషలడులుతున్నారు అని అన్నారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా అధికారానికి సైతం పిర్యాదు చేశామని తెలిపారు.

# జిల్లా విద్యాశాఖ చరిత్రలో కోదాడ విద్యా బాల వైజ్ఞానిక ప్రదర్శన మైలు రాయి.

**... జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు**



కోదాడ టౌన్ డిసెంబర్ 20(వుదయం) బాల వైజ్ఞానిక ప్రదర్శనలు సృజనాత్మకతకు ప్రతీకలుగా నిలుస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు శుక్రవారం కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి కాన్వెంట్లో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న 52వ జిల్లా స్థాయి విద్య బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. ఇటీవల గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థుల సంక్షేమ ప్రభుత్వంగా ఆదర్శంగా నిలిచిందన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న స్థానం మరి ఎవరికి ఉండదు అన్నారు. ఉపాధ్యాయుని రాష్ట్రపతి చేసిన ఘనత భారతదేశంది అన్నారు. పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే విద్యార్థులు అని రంగాల్లో రాణిస్తారు అన్నారు. . జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు మాట్లాడుతూ కోదాడలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే పద్మావతి కి కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజులపాటు జిల్లా నలుమూలల నుండి సుమారు 350 కి పైగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులచే ప్రదర్శించబడ్డాయన్నారు. కోదాడలో నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన సూర్యాపేట విద్యాశాఖ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనలో భాగస్వాములై జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల సాగర్ ఎడమ కాలవల మాజీ చైర్మన్ రెడ్డిలు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయన్నారు. అనంతరం అతిథుల సమక్షంలో విజేతలకు అన్ని విభాగాల్లో బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లాలోని వలు మండలాల ఎంఈఓ లు సెక్టోరియల్ అధికారులు కమిటీల కన్వీనర్లు అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూటల్లోకి దూసుకెళ్లిన కారు



జన్నారం,డిసెంబర్ 20(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద గల ఒక హెూటల్లోకి ఎర్టిగా కారు దూసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం రోజున ఉదయం బస్టాండ్ వద్ద గల రాములు హెూటల్లోకి ప్రధాన రహదారిపై వెళ్తున్న ఎర్టిగా కారు వాహనానికి ఒక్కసారిగా కుక్క అడ్డు రావడంతో డ్రైవర్ కుక్కను తప్పించబోవడంతో కారు హెూటల్లోకి దూసుకెళ్లింది. కారు హెూటల్లోకి దూసుకెల్లడంతో ఆస్తి నష్టం సంబవించినట్లు యజమాని పేర్కొన్నారు, ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం సమయం కావడంతో హెూటల్ వద్ద రద్దీ తక్కువ ఉండటంతో పెను ప్రమాదం తప్పినట్లు అయిందని స్థానికులు పేర్కొన్నారు.




# బిజినెస్




# 2 మిలియన్ వాహనాల ఉత్పత్తిని సాధించిన మారుతి సుజుకీ



ఈ గణనీయమైన విజయం మారుతి సుజుకీ వారి దృఢమైన తయారీ సామర్థ్యం, కస్టమర్ ప్రాధాన్యత మరియు ప్రభుత్వం యొక్క ఫ్లాగ్ షిప్ ' మేక్ ఇన్ ఇండియా ' చొరవకు అచంచలమైన నిబద్ధతను తెలియచేస్తోంది. భారతదేశపు ప్రయాణికుల వాహన పరిశ్రమలో నాయకునిగా ఉన్న మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్, తమ చరిత్రలో మొదటిసారి ఒక క్యాలండర్ సంవత్సరంలో 2 మిలియన్ వాహనాల ఉత్పత్తిని ప్రకటించింది. ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో ఈ గణనీయమైన మైలురాయిని సాధించడానికి భారతదేశంలో మారుతి సుజుకీని ఏకైక O E Mని చేసింది. ఈ మైలురాయిని చేరడానికి సుజుకీ మోటార్ కార్పొరేషన్ అంతర్జాతీయ ఆటోమొబైల్ తయారీ సదుపాయాలలో మొదటిదిగా మారింది. ఈ గణనీయమైన మైలురాయిని సాధించడం పై హిసాషి తాకేఉచి, మేనేజింగ్ డైరెక్టర్ & CEO, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ మాట్లాడుతూ.. “2 మిలియన్ ల ఉత్పత్తి మైలురాయి అనేది భారతదేశపు తయారీ సంభావ్యతకు మరియు ‘మేక్ ఇన్ ఇండియా‘ చొరవకు మా అంకితభావానికి నిరూపణ. ఈ విజయం ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడానికి, జాతి నిర్మాణంలో మద్దతు చేయడానికి మరియు భారతదేశపు ఆటోమొబొల్ పరిశ్రమను స్వావలంబనగా మరియు అంతర్జాతీయంగా పోటీయుతంగా ప్రోత్సహించడానికి మా సప్లైయర్ మరియు డీలర్ భాస్వాములతో పాటు మా నిబద్ధతను చూపిస్తోంది. నిరంతరంగా మద్దతు చేసినందకు మరియు ఈ చారిత్రక ప్రయాణంలో అంతర్భాగంగా ఉన్నందుకు మా కస్టమర్లు, ఉద్యోగులు మరియు వేల్యూ చెయిన్ భాగస్వాములకు మేము హృదయపూర్వకంగా మా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం” అని అన్నారు.

మారుతి సుజుకీ ప్రస్తుతం మూడు తయారీ కేంద్రాలను నిర్వహిస్తోంది. హర్యాణాలో రెండు (గురుగ్రామ్ మరియు మనేశర్ మరియు మరొకటి గుజరాత్ లో (హన్సల్ పూర్). మొత్తంగా, ఈ కేంద్రాలకు వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 2.35 మిలియన్ యూనిట్లుగా ఉంది. భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఆటోమొబైల్స్ కోసం పెరుగుతున్న డిమాండ్ ను ఊహించి, కంపెనీ తమ వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 4 మిలియన్ యూనిట్లకు విస్తరించడానికి ప్రణాళిక చేసింది.

దీని కోసం, ఖర్ ఖోడా, హర్యాణాలో కొత్త గ్రీన్ ఫీల్డ్ తయారీ కేంద్రాన్ని స్థాపిస్తోంది. ఖర్ ఖోడా ప్రాంతంలో నిర్మాణపు పని ప్రణాళికకు అనుగుణంగా కొనసాగుతోంది. మరియు వార్షిక సామర్థ్యం 2.5 లక్షల యూనిట్లతో మొదటి ప్లాంట్ 2025లో పని చేస్తుందని ఆశిస్తున్నారు. పూర్తిగా పని చేయడం ప్రారంభమైన తరువాత, ఖర్ ఖోండా కేంద్రంనికి ప్రతి సంవత్సరం 1 మిలియన్ యూనిట్ల ప్రణాళికాబద్ధమైన సామర్థ్యం ఉంటుంది. ఇంకా, మారుతి సుజుకీ సంవత్సరానికి 1 మిలియన్ యూనిట్ల సామర్థ్యంతో మరొక గ్రీన్ ఫీల్డ్ కేంద్రాన్ని కూడా ప్రణాళిక చేసింది.

ఈ కొత్త కేంద్రం కోసం అనుకూలమైన కేంద్రాన్ని గుర్తించే ప్రక్రియలో ఉంది. మేక్ ఇన్ ఇండియాకు ఒక ఆదర్శవంతమైన ఉదాహరణగా, మారుతి సుజుకీ భారతదేశం నుండి మొత్తం ప్యాసింజర్ వాహనాల ఎగుమతులలో దాదాపు 40% తోడ్పడుతోంది. గత 3 వరుస సంవత్సరాల కోసం మారుతి సుజుకీ ప్రముఖ ప్యాసింజర్ వాహనం ఎగుమతిదారుగా నిలిచింది.

# రూపాయి చారిత్రాత్మక పతనం ఆర్థిక వ్యవస్థకు సవాళ్లే..



తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువను పడిపోనివ్వబోమని.. అమాంతం పెంచుతామని..రూపాయి కరెన్సీల కోసం విదేశాలు లైన్ కట్టాలని నరేంద్ర మోడీ 2013లో చేసిన ప్రచార ఆర్భాటాలు బొక్కబోర్లా పడ్డాయని మరోసారి నిరూపణ అయ్యింది. రూపాయి చరిత్రలోనే అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడమే ఇందుకు నిదర్శనం. గురువారం డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు పతనమై 85.08కి దిగజారింది. రూపాయి విలువ 85 ఎగువకు పడిపోవడం భారత చరిత్రలోనే తొలిసారి. ఇంటర్ ఫారిన్ ఎక్సేంజీలో ఉదయం 85 వద్ద ప్రారంభమైంది. ఇంతక్రితం సెషన్‌లోనూ 3 పైసలు కోల్పోయి 84.94 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో అయితే రూపాయి విలువ అత్యంత పేలవంగా నమోదయ్యింది. ఈ ఒక్క నెలలోనే 0.5 శాతం విలువ కోల్పోయింది. అక్టోబర్ ముగింపు నాటికి రూపాయి విలువ 82.71గా ఉంది. గత కొన్ని రోజులుగా రూపాయి విలువ ఏ మాత్రం పుంజుకోకపోవడంతో ఆర్బీఐ వద్ద ఉన్న విదేశీ మారకం నిల్వలు భారీగా కరిగిపోతున్నాయి. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు 2014లో డాలర్‌తో రూపాయి విలువ 60లోపే ఉంది. అప్పటి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రూపాయి బలోపేతానికి మోడీ చేసిన ప్రగల్బాలకు ప్రస్తుత వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. రూపాయి నష్టాన్ని అరికట్టలేకపోతున్నారని స్పష్టమవుతోంది.మరింత పడొచ్చు.. ఇటీవల అమెరికా ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం తర్వాత డాలర్ విలువ మరింత పెరగడం, భారత మార్కెట్ల నుంచి భారీగా విదేశీ పోర్ట్‌ఫోలియో నిధులు తరలిపోవడంతో గడిచిన ఎనిమిది నెలల్లో ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి విలువ పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించడంతో డాలర్‌కు మరింత విలువ పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనమూ రూపాయి విలువపై ఒత్తిడిని పెంచుతోంది. దిగుమతులు పెరగడం,

ఎగుమతులు తగ్గడంతో రికార్డు స్థాయిలో వాణిజ్య లోటు, మందగించిన భారత జిడిపి తదితర ప్రతికూలాంశాలు అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ పడిపోవడానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయి.

రూపాయి మారకం తీరు ఇంకా ఒత్తిడిలోనే ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నిరంతర భౌగోళిక అనిశ్చితులు, దేశీయ సవాళ్లతో రూపాయి మరింత బలహీనతను చూడవచ్చని భావిస్తున్నారు. అదే జరిగితే భారత దిగుమతులు మరింత భారం కానున్నాయి. దిగుమతి ఉత్పత్తుల ధరలు పెరగనున్నాయి. ప్రభుత్వ రుణ, వడ్డీ చెల్లింపులు మరింత భారం అవుతాయి. ఈ పరిణామాలు దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాళ్లను సృష్టించనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# భారత మార్కెట్లకు ఫెడ్ దెబ్బ రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరి



భారత స్టాక్ మార్కెట్లపై అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల పిడుగు పడింది. మరోవైపు దేశీయంగా ఎలాంటి సానుకూల ఆర్థిక సంకేతాలు కానరాకపోవడంతో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో గురువారం బిఎస్ఇ సెన్సెక్స్ 964 పాయింట్లు లేదా 1.20 శాతం పతనమై 79,218కి పడిపోయింది. ఇంట్రాడేలో ఈ సూచీ 79,516.70– 79,218.05 పాయింట్ల మధ్య కదలాడింది. బిఎస్ఇ బాటలోనే ఎన్ఎస్ఇ నిఫ్టీ 247 పాయింట్ల నష్టంతో 23,952కు దిగజారింది. ఇంట్రాడేలో 24,005–23,870 మధ్య కదలాడింది. నిఫ్టీ–50లో 36 సూచీలు నష్టాలను చవి చూశాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్, ఏషియన్ పెయింట్స్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, గ్రాసిమ్ తదితర స్టాక్స్ 2.33 శాతం వరకూ అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు డాక్టర్ రెడ్డీస్, సిప్లా, బిపిసిఎల్, సన్ ఫార్మా, అపోలో హాస్పిటల్ తదితర 14 స్టాక్స్ 4.04 శాతం వరకూ పెరిగి అధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. మిడ్‌క్యాప్ 0.28 శాతం, స్మాల్ క్యాప్ 0.51 శాతం చొప్పున నష్టపోయాయి. బ్యాంక్ స్టాక్స్, ఐటి, ఫైనాన్సియల్ సర్వీసెస్, కన్జూమర్ డ్యూరబుల్స్, మెటల్ తదితర సూచీలు నష్టపోయిన వాటిలో ఉన్నాయి. తాజాగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్ల మేర కీలక వడ్డీ రేట్లను తగ్గించినట్లు ప్రకటించింది. వచ్చే 2025లో మూడు, నాలుగు సార్లు రేట్ల కోతలను మార్కెట్లు అంచనా వేయగా.. కేవలం రెండుసార్లు మాత్రమే కోత ఉండొచ్చంటూ ఫెడ్ సంకేతాలు ఇవ్వడం మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీసింది. ఫెడ్ నిర్ణయంతో నిన్న అమెరికా ప్రధాన సూచీలైన ఎస్అండ్‌పి 500, నాస్‌డాక్ భారీ నష్టాల్లో ముగిశాయి. దీని ప్రభావం భారత మార్కెట్లతో పాటు ఇతర ప్రధాన మార్కెట్లపైనా పడింది. దేశీయంగా ఒక్క పూటలోనే మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్లు హరించుకుపోగా.. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.450 లక్షల కోట్లకు పడిపోయింది. విదేశీ సంస్థాగత మదుపర్లు గత మూడు సెషన్లలో దాదాపు రూ.8వేల కోట్లను భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి వెనక్కు తీసుకున్నారు.

# మైండ్ బ్లోయింగ్ న్యూస్..

## భారీగా తగ్గిన బంగారం ధర..



బంగారం ధరలు ప్రతిరోజూ పెరుగుతూ, తగ్గుతుంటాయి. అంతర్జాతీయ పరిణామాలతో ఈ మార్పులు చోటుచేసుకుంటుంటాయి. కాగా, నిన్న స్వల్పంగా తగ్గిన బంగారం ధర, నేడు అంటే శుక్రవారం భారీగా తగ్గింది. దీంతో వినియోగదారులకు గుడ్ న్యూస్ వచ్చినట్లైంది. వెండి కూడా అదే బాటలో పయణిస్తోంది. తాజాగా దేశంలో ప్రధాన నగరాల్లో బంగరం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంనే సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో నిత్యం మార్పులు జరుగుతూనే ఉంటాయి. ఈ క్రమంలో ఓసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి. గత కొన్ని రోజులుగా క్రితం భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా అంటే శుక్రవారం గోల్డ్, సిల్వర్ ధర భారీగా తగ్గింది. శుక్రవారం (20 డిసెంబర్ 2024) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.650 తగ్గి రూ.70,690లకు చేరుకుంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 710లు తగ్గి రూ.77,120లకు చేరుకుంది. వెండి కిలో ధర నిన్నటితో పోల్చితే రూ. 1000లు తగ్గి రూ.98,900లుగా ఉంది.

# మీ ఇంటికే కొత్త పాన్ కార్డ్..

భారత్‌లో ప్రతి ఒక్క పన్ను చెల్లింపుదారుడికి పర్మనెంట్ అకౌంట్ నంబర్ (పాన్) అనేతి తప్పనిసరైన డాక్యుమెంట్. ఆదాయపు పన్ను, ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్లకు సంబంధించిన ఒక ప్రత్యేకమైన గుర్తింపు. ట్యాక్స్ పేయర్లతో పాటు రూ.50 వేలకు మించి ఆర్థిక లావాదేవీలు నిర్వహించే వారు సైతం పాన్ కార్డును చూపించాల్సి ఉంటుంది. పర్మినెంట్ అకౌంట్ నంబర్ కార్డు అనేది అందరికీ తెలిసిందే. ఏ ఆర్థిక లావాదేవీ చేయాలన్నా ఇది తప్పనిసరి. ముఖ్యంగా వస్తువులను అమ్మడం, కొనడం, విసాకి అప్లై చేయాలన్నా, అతి ముఖ్యంగా ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్(ఐటీఆర్) దాఖలుకు పాన్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిందే. ఎక్కువ మొత్తంలో బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేయాలన్నా పాన్ తప్పనిసరి ఇవ్వాల్సిందే. ఇది పది సంఖ్యలతో ఉంటుంది. ప్రతి పాన్ కార్డు జీవిత కాల వ్యాలిడిటీతో ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ మంజూరు చేస్తుంది. ట్యాక్స్ పేయర్లతో పాటు రూ.50 వేలకు మించి ఆర్థిక లావాదేవీలు నిర్వహించే వారు సైతం పాన్ కార్డును చూపించాల్సి ఉంటుంది. దీంతో చాలా మంది పాన్ కార్డు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పాన్ 2.0 ప్రాజెక్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పాజెక్టులో భాగంగా క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డు ప్రింటింగ్ మొదలు పెట్టింది. తమ పాన్ కార్డు రీప్రింట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మరి అది ఎలాగో చూద్దాం.

# జాతీయం - అంతర్జాతీయం



# అమిత్‌షా తప్పుకో!

## ప్రతిపక్షాల నినాదాలతో దద్దరిల్లిన పార్లమెంటు

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవాల సందర్భంగా రాజ్యాంగంపై రాజ్యసభలో జరిగిన చర్చలో అంబేద్కర్ గురించి అవమానకర వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే హెూం మంత్రి పదవి నుంచి తప్పుకోవాలని యావత్ ప్రతిపక్షం ముక్త కంఠంతో డిమాండ్ చేసింది. ప్రతిపక్షాల నిరసనలు, ఆందోళనలతో పార్లమెంటు ఉభయ సభలు దద్దరిల్లాయి. ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే మరుసటి రోజుకు వాయిదా పడ్డాయి. పార్లమెంటు ప్రధాన ముఖద్వారం (మకరద్వార్) వద్ద ప్రతిపక్ష ఎంపీలను బిజెపి సభ్యులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. ప్రతిపక్ష ఎంపీలు మకర ద్వార్ ఎక్కి తమ నిరసనాగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో సమస్యను పక్కదారి పట్టించేందుకు బిజెపి తోపులాట అంశాన్ని ముందుకు తెచ్చేయత్నం చేసింది. తోపులాటలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ మల్లికార్జున ఖర్గేకు, అలాగే బిజెపి ఎంపీకి ఒకరికి గాయాలయ్యాయి. తమ ఎంపీ పడిపోవడానికి రాహుల్ గాంధీయే కారణమని బిజెపి ఆరోపించింది. ఇరు పక్షాలు పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేశాయి. అసలు సమస్య నుంచి దృష్టి మళ్లించేందుకే రాహుల్‌పై బిజెపి తప్పుడు కేసు పెట్టిందని కాంగ్రెస్ విమర్శించింది. అమిత్‌షా వ్యాఖ్యలపై దేశవ్యాపితంగా నిరసనాగ్రహాలు వ్యక్తమవుతుంటే, ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఆయనను పూర్తిగా వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. సోషల్ మీడియాలో ఆయన వరుస పోస్టులు పెడుతూ, అమిత్‌షాను కాపాడేందుకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ఎదురుదాడికి దిగారు. రాహుల్ గాంధీ భయపెట్టే విధంగా ప్రవర్తించారని బిజెపి రాజ్యసభ సభ్యుడు ఫాంగ్నాన్ కొన్యాక్ రాజ్యసభ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.

## రష్యా బలగాల అదుపులో మాస్కో బాంబు పేలుడు అనుమానితుడు

మాస్కో : సీనియర్ సైనిక జనరల్ సహా ఇద్దరు మృతికి కారణమైన మాస్కో బాంబు పేలుడుకు సంబంధించి అనుమానితుడిని తమ అదుపులోకి తీసుకున్నట్లు రష్యన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎఫ్ఎస్‌బి బుధవారం తెలిపింది. ఆ అనుమానితుడు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సర్వీసెస్ రిక్రూట్ చేసుకున్న ఉజ్బెక్ పౌరుడని పేర్కొంది. ఆ వ్యక్తి పేరును ఎఫ్ఎస్‌బి వెల్లడించలేదు. ఉక్రెయిన్ తనను నియమించిందని ఆ వ్యక్తే చెప్పాడని, 30ఏళ్ల లోపు వయసు వుందని తెలిపింది. ఉక్రెయిన్‌లో మాస్కో మిలటరీ ఆపరేషన్ సందర్భంగా చేపట్టిన చర్యలపై బ్రిటన్, కెనడాలతో సహా పలు దేశాల నుండి రష్యా సైనిక జనరల్ కిరిలొవ్ ఆంక్షలు ఎదుర్కొంటున్నారు. నిషేధిత రసాయన ఆయుధాలతో యుద్ధం చేస్తున్నారంటూ సోమవారం ఉక్రెయిన్ ఆయనపై క్రిమినల్ దర్యాప్తు చేపట్టగా, మంగళవారం బాంబు దాడిలో చనిపోయారు. ఈ దాడిలో కిరిలొవ్ ప్రయాణిస్తున్న కారు బాగా దెబ్బతినగా, డ్రైవర్ గాయాలతో బతికి బయటపడ్డాడు. తన నివాసం నుండి కిరిలొవ్ బయటకు రాగానే రిమోట్ పరికరంతో పేలుడు పదార్థాలను పేల్చివేసినట్లు భావిస్తున్నారు. పేలుడుకు 1.5 మీటర్ల దూరంలోనే వున్న కిరిలోవ్ ఆయన సహాయకుడు చనిపోయారు. ఆ సమయంలో డ్రైవర్ తన అధికార వాహనంలో వున్నారు.

ఆ పేలుడు ధాటికి డ్రైవర్ కంగారు పడ్డాడు. పదునైన ముక్కలు ముఖంపై లోతుగా గుచ్చుకుపోవడంతో డ్రైవర్ ముఖం గుర్తు పట్టడానికి వీల్లేకుండా పోయింది. ఉక్రెయిన్ స్పెషల్ సర్వీసెస్ ఈ దాడికి పాల్పడ్డాయని రష్యా దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.



## 4శాతం మేరా వృద్ధి చెందుతున్న రష్యా ఆర్థిక వ్యవస్థ

మాస్కో : రష్యా ఆర్థిక పరిస్థితి బాగుందని అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఈ ఏడాది దాదాపు 4శాతం మేరా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోందని చెప్పారు. వినిమయ ద్రవ్యోల్బణం అధికంగా 9.3శాతం వుందని అంగీకరించారు. అయితే దాన్ని కుదించడానికి సెంట్రల్ బ్యాంక్ చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా వుందని స్పష్టం చేశారు. ప్రతి ఏటా రష్యా అధ్యక్షుడు నిర్వహించే ఈ పత్రికా సమావేశం సుదీర్ఘంగా సాగుతుంది. దేశ రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై అధ్యక్షుడి నియంత్రణను తెలియచేసేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేయబడుతుంది. ఈసారి ప్రశ్నోత్తరాల సెషన్‌లా సాగిన ఈ సమావేశంలో అనేక అంశాలపై పుతిన్ మాట్లాడారు. దేశ విదేశీ జర్నలిస్టులు హాజరయ్యారు. మొదటిసారిగా కృత్రి మేథస్సును ఈ కార్యక్రమం కోసం వాడారు. రష్యాలోని 11 టైమ్ జోన్‌ల వ్యాప్తంగా ఈ పత్రికా సమావేశాన్ని ప్రభుత్వ టివి ప్రసారం చేస్తుంది. సాధారణంగా దేశీయ, స్థానిక అంశాలే ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈసారి సామాన్య ప్రజలు ఇప్పటికే 20లక్షలకు పైగా ప్రశ్నలు అధ్యక్షుడికి పంపించారని రష్యన్ ప్రభుత్వ మీడియా తెలియచేసింది. కాగా ఈసారి ఉక్రెయిన్‌లో రష్యా మిలటరీ చర్య, పశ్చిమ దేశాలతో పెరుగుతున్న ఉద్రిక్తతలకు సంబంధించి ప్రశ్నలు ఎక్కువగా వస్తాయని భావిస్తున్నారు. రష్యా ప్రత్యేక మిలటరీ చర్యకు విజయవంతమైన ముగింపు వుంటుందని పుతిన్ ప్రతిన చేశారు. ఈ ఏడాది రష్యా కదన రంగ విజయాల గురించి ఆయన గొప్పగా చెప్పారు.

## ఢిల్లీలో చెట్ల గణనకు సుప్రీంకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ : దేశరాజధానిలో చెట్ల గణనకు సుప్రీంకోర్టు గురువారం ఆదేశించింది. ట్రీ అథారిటీ, ఫారెస్టు రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఈ గణన నిర్వహించాలని తెలిపింది. ఒక ట్రీ ఆఫీసర్ 50కు పైగా చెట్ల నరికివేతకు అనుమతి ఇవ్వడంపైనా, సుప్రీంకోర్టు అనుమతి లేకుండా చెట్ల నరికివేతకు ఢిల్లీ ప్రభుత్వం అనుమతించకుండా నిరోధించాలని దాఖలైన పిటీషన్ విచారణలో జస్టిస్ ఎఎస్ ఒకా, జస్టిస్ మన్మోహన్‌ల ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. చెట్లను సంరక్షించడం ట్రీ ఆఫీసర్ ప్రాథమిక కర్తవ్యమని, యాంత్రికంగా జారీ చేసిన ఆదేశాలతో చెట్ల నరికివేతకు అనుమతించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ట్రీ ఆఫీసర్ తీసుకునే నిర్ణయాన్ని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ (సిఇసి) తప్పనిసరిగా పరిశీలించాలని కూడా ఆదేశించింది. ఈ సందర్భంగా ఢిల్లీ చెట్ల సంరక్షణ చట్టం 1994 ప్రకారం ట్రీ ఆఫీసర్లపై పర్యవేక్షణా అధికారాల అవసరాన్ని ధర్మాసనం ప్రస్తావించింది.

రాజధానిలో చెట్ల నరికివేతకు ముందస్తు అనుమతి అవసరమా.. లేదా అనే విషయాన్ని పరిశీలిస్తామని కూడా పేర్కొంది. ధర్మాసనానికి అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సమాధానం ఇస్తూ చెట్ల గణనకు ఫారెస్ట్ సర్వే ఇండియా, ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

## ఢిల్లీ అల్లర్ల కేసులో ఉమర్ ఖాలీద్‌కు తాత్కాలిక బెయిల్

న్యూఢిల్లీ : తన బంధువు వివాహానికి హాజరయ్యేందుకు జేఎన్‌యూ విద్యార్థి ఉమర్ ఖాలీద్‌కు ఢిల్లీ కోర్టు బుధవారం ఏడు రోజుల తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్లలో ఉమర్ ప్రమేయం ఉన్నదంటూ ఆయనపై పోలీసులు కుట్ర కేసు నమోదు చేశారు. జనవరి 1వ తేదీన న్యూఢిల్లీలోని అబుల్ ఫజల్ ఎన్‌క్లేవ్‌లో మసీద్ ఇషాత్ ఇస్లాం వద్ద తన బంధువు వివాహం జరుగుతుందని, దానికి ముందు డిసెంబర్ 30, 31 తేదీల్లో హల్దీ, మెహందీ కార్యక్రమాలు ఉంటాయని, వాటికి అమెరికాలో ఉన్న తన సోదరి హాజరవుతున్నందున బంధువులతో పాటు ఆమెను కూడా కలుసుకునేందుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని ఉమర్ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి ఈ నెల 28వ తేదీ ఉదయం నుంచి జనవరి 3వ తేదీ సాయంత్రం వరకూ బెయిల్ మంజూరు చేశారు. ఇరవై వేల రూపాయల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించి బెయిల్ పొందవచ్చునని ఆదేశించారు. 2020 ఫిబ్రవరి 23, 25 తేదీల మధ్య ఈశాన్య ఢిల్లీలో అల్లర్లకు పాల్పడేందుకు ఉమర్ తదితరులు పథకం ప్రకారం కుట్ర పన్నారని పోలీసులు ఆరోపించారు. ఐపీసీ, ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టూ పబ్లిక్ ప్రాపర్టీ చట్టం, ఆయుధ చట్టం, ఉపా కింద కేసు నమోదు చేశారు. 2020 సెప్టెంబర్ 13న ఆయనను అరెస్ట్ చేశారు.న

## మహిళపై 72 మంది అత్యాచారం.. మాజీ భర్తే దోషి

భార్యకు మత్తుమందు ఇచ్చి పలువురితో అత్యాచారం చేయించిన కేసులో ఆమె మాజీ భర్త డొమినిక్ పెలికాట్(72)తోపాటు , అత్యాచారానికి పాల్పడిన మరో 50 మందిని ఫ్రాన్స్ కోర్టు దోషులుగా తేల్చింది. ఫ్రాన్స్‌లో సంచలనం రేపిన ఈ కేసుపై ఇప్పటికే పలుమార్లు న్యాయస్థానం విచారణ చేపట్టింది. డొమినిక్‌తోపాటు వారందరినీ నేరస్తులుగా పరిగణిస్తున్నట్టు న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రపంచం తలదించుకునేలా ఓ మహిళపై పాశవికంగా ప్రవర్తించిన డొమినిక్‌కు మాత్రం 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మిగతా దోషులకు విధించిన శిక్షపై స్పష్టత లేదు. ఫ్రాన్స్ లోని ఓ ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగి అయిన డొమినిక్ పెలికాట్ , భార్యపై కొన్నేళ్లపాటు



కిరాతకంగా ప్రవర్తించాడు. రాత్రిపూట ఆమె తినే ఆహారంలో రహస్యంగా డ్రగ్స్ కలిపి తినిపించేవాడు. ఆమె మత్తు లోకి జారుకున్న తరువాత ఇంటికి కొందరు వ్యక్తుల్ని రప్పించేవాడు. వారు ఆమెపై లైంగిక దాడికి పాల్పడుతుంటే రహస్య కెమెరాల్లో రికార్డు చేసేవాడు. ఇలా దాదాపు పదేళ్లపాటు ఆమెపై అకృత్యాలు కొనసాగాయి. 2011 నుంచి 2020 మధ్య కాలంలో ఈ దారుణాలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. 2020లో ఓ షాపింగ్ సెంటర్‌లో డొమినిక్ కొందరు మహిళలను రహస్యంగా వీడియో తీస్తుండగా అక్కడి సెక్యూరిటీ గార్డు గుర్తించి పట్టుకున్నాడు. ఆ తరువాత పోలీస్‌లు అతడి ఫోన్, కంప్యూటర్‌ను తనిఖీ చేయగా భార్యపై చేయించిన అకృత్యాలు బయటపడ్డాయి. మొత్తం 72 మందితో92 సార్లు భార్యపై అత్యాచారం చేయించినట్టు దర్యాప్తులో తేలింది. ఈ దురాగతాలకు పాల్పడిన వారి వయసు 26 నుంచి 73 ఏళ్ల మధ్యలో ఉంటుందని పోలీసులు వెల్లడించారు. వీరిలో51 మందిని గుర్తించగా, మిగిలిన వారి ఆచూకీ లభించలేదు. కోర్టు విచారణలో తాను చేసిన అకృత్యాలను డొమినిక్ అంగీకరించాడు. డొమినిక్ వ్యవహారం బయటి ప్రపంచానికి తెలియడంతో బాధితురాలు అతడి నుంచి విడిపోయింది. బహిరంగ విచారణ చేపట్టాలని కోర్టును ఆశ్రయించింది.

## మణిపూర్, మరో రెండు ఈశాన్య రాష్ట్రాలకు 'సురక్షిత ప్రాంత అనుమతి'

న్యూఢిల్లీ : దాదాపు రెండేళ్ల నుంచి హింసాకాండతో రగులుతున్న మణిపూర్‌తో సహా మరో రెండు ఈశాన్య రాష్ట్రాలకు విదేశీయులకు 'సురక్షిత ప్రాంత అనుమతి' చట్టాన్ని కేంద్రం మళ్లీ తీసుకొచ్చింది. కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం రాత్రి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. 'పునరుద్ధరణతో మణిపూర్‌ను సందర్శించే విదేశీయుల కదలికలను అధికారులు నిశితంగా పరిశీలిస్తారు.

విదేశీయులు ఈ ఉత్తర్వులకు అనుగుణంగా అవసరమైన అనుమతిని పొందాల్సి వుంటుంది'

అని ప్రకటనలో తెలిపింది. మణిపూర్, నాగాలాండ్,



మిజోరంలో ఈ చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపింది. దీని ప్రకారం ఈ రాష్ట్రాల్లో పర్యటించే విదేశీయులు ముందస్తు అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది. ఈ చట్టం ప్రకారం విదేశీయులకు పది రోజులు మాత్రమే అనుమతి మాత్రమే ఇస్తారు. ఈశాన్య రాష్ట్రాల్లో సమీప దేశాల నుంచి చొరబాట్లు ఎక్కువవుతున్నాయనే వార్తలతోనే ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

సేనాపతి జిల్లాలో జరిగే ఒక సాంస్కృతిక కార్యక్రమానికి హాజరయ్యేందుకు కంగ్‌పోక్పి జిల్లా నుంచి రోడ్డు మార్గం ద్వారా వెళ్లవద్దని మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్‌ను ఒక సంస్థ హెచ్చరించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు కేంద్రం ఈ ప్రకటనలో తెలిపింది.

## రెండు బస్సు ప్రమాదాల్లో 52 మంది మృతి

కాబూల్ : సెంట్రల్ ఆఫ్ఘనిస్థాన్‌లో రెండు ఘోర బస్సు ప్రమాదాలు జరిగాయి. రెండు వేర్వేరు బస్సు ప్రమాదాల్లో 52 మంది మరణించగా, సుమారు 65 మంది గాయపడినట్లు తాలిబన్ అధికార ప్రతినిధులు గురువారం వెల్లడించారు. గాయపడినవారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.రాజధాని కాబూల్, దక్షిణ కాందహార్ నగరాల మధ్య ఒకే హైవేపై బుధవారం రాత్రి ఈ ప్రమాదాలు జరిగినట్లు సమాచార, సాంస్కృతిక ప్రావిన్స్ హెడ్ హమీదుల్లా నిసార్ ఎక్స్‌లో పేర్కొన్నారు. అయితే ఏ ప్రమాదంలో ఎంతమంది మరణించారు, ఎంతమందికి గాయాలయ్యాయి అన్న వివరాలు వెల్లడించలేదు. కాబూల్ – కాందహార్ హైవేపై ఓ బస్సు ఇంధన ట్యాంక్‌ను ఢీ కొనగా, మరో బస్సు ట్రక్కుని ఢీ కొట్టిందని నిసార్ పేర్కొన్నారు.సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించాయని, కొందరి పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. దశాబ్దాల పాటు నెలకొన్న సంఘర్షణతో ఆఫ్ఘనిస్థాన్‌లో రోడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం, హైవేలపై ప్రమాదకరమైన డ్రైవింగ్, నియంత్రణ లేకపోవడంతో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది మార్చిలో హెల్మాండ్ ప్రావిన్స్‌లో బస్సు ఇంధన ట్యాంకర్‌ను ఢీ కొట్టడంతో 20 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు.

## మనువాద దృక్పథాన్ని బయటపెట్టారు



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఖండించింది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది. "రాజ్యాంగం 75వ వార్షికోత్సవంపై రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా.. అంబేద్కర్‌ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయి. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం గురించి మాట్లాడుతూ అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు. ప్రధాని మోడీ అమిత్ షాను సమర్థించిన విధానం అన్యాయమైనది. అమిత్ షాకు కేంద్ర హెూం మంత్రిగా ఉండే హక్కు లేదు" అని పేర్కొన్నది. అమిత్ షా వ్యాఖ్యలు పార్లమెంటుతో పాటు దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారి తీసిన విషయం విదితమే. కేంద్ర మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళన సైతం నిర్వహించిన విషయం తెలిసిందే.

## రోజుకు రూ.9.25 లక్షలు

భోపాల్ : మధ్య ప్రదేశ్‌లో కొలువుతీరిన బిజెపి కొత్త ప్రభుత్వం ఏడాది కూడా పూర్తికాకుండానే.. కేవలం విమాన ప్రయాణాల కోసం రూ.32.85 కోట్లు ఖర్చు చేసింది. అంటే రోజుకు రూ.9.25 లక్షలను వ్యయం చేసింది. గత ఏడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబర్ వరకూ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, ఇతర మంత్రులు, సీనియర్ అధికారులు ప్రభుత్వ, ప్రైవేటు విమానాలను ఉపయోగించి 666 ప్రయాణాలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రతాప్ గ్రెవాల్ అసెంబ్లీలో ఈ విమాన ఖర్చుల గురించి ప్రశ్నించారు. ప్రభుత్వం చేసిన 666 ప్రయాణాల్లో 428 అద్దె విమానాలు, మరో 238 ప్రయాణాలు ప్రభుత్వ విమానాలు, హెలికాప్టర్లలో చేసినవని ఎమ్మెల్యే తెలిపారు. 428 అద్దె విమాన ప్రయాణాల్లో 90 శాతం ప్రయాణాలను ముఖ్యమంత్రే చేశారని చెప్పారు. అద్దె విమానాల విషయాన్ని ప్రభుత్వ అధికారులు కూడా ధ్రువీకరించారు. ప్రభుత్వ విమానాలు అందుబాటులో లేకపోవడంతో అద్దెకి విమానాలను తీసుకోవాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. అద్దె విమానాలను తగ్గించడానికి కొత్తగా 3500 జెట్‌ను కొనుగోలు చేయనున్నామని, 2026లో డెలివరీ అయ్యే దీనిని ఖరీదు రూ.234 కోట్లు అని చెప్పారు. అంటే దాదాపు రెండేళ్ల తరువాత మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ఈ విమానం అందుబాటులోకి రానుంది. ప్రస్తుత లెక్కల ప్రకారం వచ్చే రెండేళ్లల్లోనూ మోహన్ యాదవ్ ప్రభుత్వం కేవలం విమానయానాలకే దాదాపు రూ.72 కోట్లను అదనంగా ఖర్చు చేయనుందని విమర్శకులు అంచనా వేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో గత ఏడాది డిసెంబరులో మోహన్ యాదవ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో ఇంతకుముందు అధికారంలో ఉన్న బిజెపికే చెందిన శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వం కూడా విమాన ప్రయాణాల కోసం భారీగా ఖర్చు చేసింది. 2020 ఏప్రిల్ నుంచి 2023 మార్చి వరకూ 1,639 ప్రయాణాల కోసం సుమారు రూ.37 కోట్లను ప్రైవేటు విమాన సంస్థలకు చెల్లించింది.

# చక్కని ఆరోగ్యం

# ఇవి తింటే 100 రోగాలు మాయం..!

**1. కొర్రలు : నరాల శక్తి, మానసిక దృఢత్వం, ఆర్థయిటిస్, పార్కిన్సన్, మూర్ఛరోగాల నుండి విముక్తి.**
**2. అరికలు : రక్తశుద్ధి, రక్తహీనత, రోగనిరోధక శక్తి, డయబిటిస్, । మలబద్ధకం, మంచినిద్ర.**
**3. ఊదలు : లివరు, కిడ్నీ, నిర్నాల గ్రంధులు (ఎండోక్రెయిన్ గ్లాండ్స్), కొలెస్టరాల్ తగ్గించడం, కామెర్లు.**
**4. సామలు : అండాశయం, వీర్యకణ సమస్యలు, పిసిఒడి, సంతానలేమి సమస్యల నివారణ.**

5. అందు కొర్రలు : జీర్ణాశయం, ఆర్థయిటిస్, బి.పి. థైరాయిడ్, కంటి సమస్యలు, .ఊబకాయ నివారణ. ఏ ఆహార పదార్థ గుణగణాలైనా దానిలో ఉండే ఫైబర్, కార్బోహైడ్రేట్ల నిష్పత్తిని బట్టి నిర్ణయింపబడుతుంది. వీటి నిష్పత్తి 10 కంటే తక్కువ ఉండే రోగాలను తగ్గించ గలిగే శక్తి ఉన్న ఆహారం కింద లెక్క ఈ సిరిధాన్యాలలో ఈ నిష్పత్తి 5.5 నుంచి 8.8 వరకు ఉంటుంది. వరి బియ్యంలో ఆ నిష్పత్తి 385 ఉంటుంది. ముడి బియ్యం, గోధుమలలో కూడా ఈ నిష్పత్తి పెద్దగా తేడా లేదు. సిరిధాన్యాల వాడుటకు ముఖ్య సూచనలు: ఒక్క అందు కొర్రలను మాత్రం కనీసం 4 గంటలు నానబెట్టిన తరువాతే వండుకోవాలి. మిగతా సీరిధాన్యాలను కనీసం రెండు గంటలు నానబెట్టిన తరువాత వండుకోవచ్చు. సమయాభావం ఉ ంటే ముందురోజు రాత్రే నానబెట్టుకోవచ్చు.

ఈ సిరిధాన్యాలను కలగలిపి వాడొద్దు. దేనికి అది విడివిడిగా వండుకోవాలి. కలగలిపితే ఏ రకమైన ప్రయోజనం కలుగదు.ఏ ఆరోగ్య సమస్యలు లేనివారు రెండు రోజులు ఒక రకం సిరిధాన్యాన్నే వాడాలి. తరువాత రెండు రోజులు వేరొక సిరిధాన్యాన్ని వాడాలి. అలాగ ఈ ఐదు రకాల సిరిధాన్యాలు ఒకదాని తరువాత ఒకటి చొప్పున వాడుకోవాలి పదకొండవ రోజు తిరిగి మొదటి సిరిధాన్యంతో మొదలు పెట్టాలి.

వీటితోపాటు కషాయాలు కూడా తీసుకుంటే ఇంకా మంచిది. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, వారి సమస్యనుబట్టి ఈ సిరిధాన్యాలలో కొన్నిటిని ఎక్కువ రోజులు వాడాల్సి రావొచ్చును. ఉదాహరణకు, ఒకటి కంటే ఎక్కువ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పైన వివరించిన పట్టికలో సూచించిన విధంగా వారికి అవసరమైన సిరిధాన్యాలను ఒక్కొక్క రోజు వాడుకుని తిరిగి ముందు ఎంపిక చేసుకున్న ధాన్యాలను మరల మూడు రోజుల చొప్పున వాడుకోవాలి. ఉదాహరణకు, సుగర్, కిడ్నీ సమస్యలు ఒకరికే ఉంటే వారు అరికలు 3 రోజులు, ఊదలు 3 రోజులు తింటూ మిగతా 3 రకాల ధాన్యాలను ఒక్కొక్క రోజు తినాలి. ఆ సమస్యతో పాటు ప్రాస్టేటు సమస్య కూడా ఉంటే సామలు కూడా 3 రోజులు తింటూ మిగిలిన రెండు ధాన్యాలను ఒక్కొక్కరోజు తినాలి. వరి బియ్యం, గోధుమ, మైదా, పాలు, పంచదార, కాఫీ, టీ, అయోడైజ్డ్ సాల్ట్, మాంసాహారం, రిఫైన్ ఆయిల్స్ తప్పనిసరిగా మానివేసి, దీనిని ఒక జీవన విధానంగా చేసుకోవాలి. పెరుగు, మజ్జిగ వాడుకోవచ్చును. సముద్రపు ఉప్పు గానుగ నూనె వాడుకోవాలి. వీటితో పాటు కొన్ని రకాల ఆకు కషాయాలు తీసుకుంటే ఇంకా మంచిది. మహిళల సమస్యలకు గోంగూర ఆకుల కషాయం బాగా పనిచేస్తుంది.రోగ నిరోధకశక్తి



పెంపొందించకోవడానికి గరికే కషాయం పనిచేస్తుంది. కొత్తిమీర, పుదీనా, నిమ్మగడ్డి ఆకుల కషాయాలు ఎవరైనా వాడవచ్చును. ఏ కషాయమైనా ఒకవారం మాత్రమే వాడాలి. ఒకదాని తరువాత ఒకటి వాడుకోవాలి. సుగర్ ఉన్న వారికి దొండ ఆకుల కషాయం, దాల్చిన చెక్క కషాయం మంచివి. ఇవి పరగడుపున తీసుకోవాలి.

కషాయం తయారు చేసే విధానం: రాగి పాత్రలో ఉ ంచిన 150-200 మి.లి. నీరు తీసుకుని, (రాగి పాత్రలలో వేడివంట చెయ్యకూడదు) వేరే గిన్నెలో నీరు మరిగించి, దానిలో మనకు అవసరమైన 5-6 ఆకులు వేసి నాలుగు నిమిషాలపాటు ఉంచి, స్టవ్ కట్టేసిన తరువాత 2 నిమిషాలు మూతపెట్టి, ఆ తరువాత వడగట్టి, ఆ నీటిని త్రాగాలి. ఇలా రోజుకు 2-3 సార్లు చెయ్యాలి. ఉదయం పరగడుపున ఒకసారి, మధ్యాహ్నం, రాత్రి భోజనానికి ఒక గంట ముందు తీసుకోవాలి. రక్తహీనతకు 3 రోజులు అరికెలు. 3 రోజులు సామలు రోజుకి 3 పూటలు తినాలి. తరువాత 3 రోజులు ఒక్కొక్క సిరిధాన్యాం 3 పూటలు తినాలి. దీనితోపాటు పరగడుపున క్యారెట్, ఉసిరి, జామ లేదా బీట్రూట్, రసం తీసుకోవాలి, సాయంత్రం 20 కరివేప ఆకులు, 1 గ్లాసు పల్చటి మజ్జిగతో మిక్సీలో వేసి తిప్పి, 15-20 నిమిషాల తరువాత, భోజనానికి 1 గంట ముందు తీసుకుంటే ఒక నెలలో రక్తహీనత నివారింపబడుతుంది.

ఈ సిరిధాన్యాలతో అన్ని రకాల వంటకాలు వండుకోవచ్చును. మనం వరి బియ్యం, గోధుమలతో చేసుకునే అన్ని రకాల వంటకాలు చేసుకోవచ్చును. పైగా అత్యంత రుచికరంగా కూడా ఉంటాయి. ఈ సిరిధాన్యాలకు 5-6 రెట్లు నీళ్లుపోసి, 4-5 గంటలు నానబెట్టి, ఆ తరువాత గంజిలాగ వండుకుని రోజులో ఎప్పుడైనా, ఏ వయసు వారైనా తీసుకోవచ్చు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు 3 రోజులు సామ బియ్యం, ఒక రోజు అరికెలు, ఒక రోజు ఊదలు, ఒక రోజు కొర్రలు, ఒకరోజు అందు కొర్రలు వండుకుని మూడుపూటలు అదే తినాలి. తిరిగి 3 రోజులు సామలు, తరువాత నాలుగు రోజులు ఒక్కొక్క సిరిధాన్యం తినాలి. దీనికి తోడు మెంతి ఆకుల కషాయం ఒక వారం, పుదీన ఆకుల కషాయం ఒక వారం, తమలపాకుల కషాయం ఒక వారం రోజుకి 2-3 సార్లు తీసుకోవాలి. గానుగలో స్వయంగా తీయించుకున్న కొబ్బరినూనె రోజూ ఉ దయం 3 చెంచాలు 3 నెలల పాటు తీసుకుటే 20 వారాలలో అన్నిరకాల మందులు మానివేయవచ్చును.

# ఈ హోమ్ రెమిడీస్ తో వైట్ హెయిర్ కి చెక్ పెట్టండి

చాలా మంది వైట్ హెయిర్ సమస్యతో బాధపడుతుంటారు. కానీ ఆ సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టాలంటే ఇండియా హెరాల్డ్ అందిస్తున్న ఈ పద్ధతులు పాటించండి.... ఒక కప్పు పెరుగులో రెండు గ్రాముల నల్ల మిరియాలు వేసి బ్లెండ్ చేయండి. ఈ పేస్ట్ ని జుట్టు కుదుళ్ళ నించీ చివరల వరకూ పట్టించండి. ఈ పని చేస్తున్నప్పుడు ఆ చేత్తో కళ్ళు నలుపుకోకండి, కళ్ళు మండుతాయి. ఒక గంట వదిలేసిన తరువాత సల్ఫేట్ ఫ్రీ షాంపూ తో



తలస్నానం చేయండి. ఇలా వారానికి మూడు సార్లు చేయవచ్చు. ఇలా రెగ్యులర్ గా చేస్తే తెల్ల జుట్టు నల్లబడడమే కాక జుట్టు సాఫ్ట్ గా అవుతుంది కూడా.ఒక పాన్ లో అరకప్పు కొబ్బరి నూనె వేసి మరిగించండి. అందులో పావు కప్పు మెంతులు వేసి ఇంకొక ఏడెనిమిది నిమిషాలు ఉంచండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వండి. మెంతులు తీసేసి ఆ ఆయిల్ ని ఒక జార్ లోకి తీసుకోండి. ఇప్పుడు కొంచెం నూనె తీసుకుని జుట్టుకి పట్టించండి. రాత్రంతా అలా వదిలేసి పొద్దున్న సల్ఫేట్ ఫ్రీ షాంపూ తో తలస్నానం చేయండి.

ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయవచ్చు.రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె లో ఒక టేబుల్ స్పూన్ నిమ్మ రసం కలపండి. దీన్ని స్కాల్ప్ నుండి జుట్టు చివరల వరకూ నెమ్మదిగా పట్టించండి. అలా ముప్పై నిమిషాలు వదిలేయండి. సల్ఫేట్-ఫ్రీ షాంపూ తో స్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేయవచ్చు. దీని వల్ల ఆల్రెడీ తెల్లబడిన జుట్టు నల్లగా మారదు కానీ, కొత్త తెల్ల జుట్టు రావడం తగ్గుతుంది.

ఒక కప్పు నీళ్ళు మరగబెట్టి అందులో రెండు టీ స్పూన్ల బ్లాక్ టీ ఆకులు వేసి రెండు నిమిషాలు మరిగించండి. ఈ మిశ్రమం చల్లారాక మీ జుట్టుకి పట్టించి ఒక గంట ఆరనివ్వండి. ఆ తరువ చన్నీటితో తలస్నానం చేయండి. షాంపూ చేయకండి. ఇలా రెండు వారాలకి ఒకసారి చేయవచ్చు. బ్లాక్ టీ మీ హెయిర్ కి బ్లాక్ కలర్ ని ఇస్తుంది. అలాగే, డల్ హెయిర్ ని రివైవ్ చేస్తుంది.మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెలో ఒక గుప్పెడు కరివేపాకు వేసి వేడి చేయండి. పాన్ అడుగున నల్లగా ఏర్పడేవరకూ ఇలా చేయండి. ఇది చల్లారిన తరువాత స్కాల్ప్ నుండీ జుట్టు చివర వరకూ నెమ్మదిగా పట్టించండి. ఒక గంట తరువాత సల్ఫేట్-ఫ్రీ షాంపూ తో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయవచ్చు. కరివేపాకు జుట్టు కుదుళ్ళలో ఉండే మెలనిన్ని రిస్టోర్ చేస్తుంది. దీని వల్ల జుట్టు బాగా పెరుగుతుంది కూడా. ఆరు బంగాళా దుంపల నుండి తొక్క తీయండి. ఆ తొక్కల్ని రెండు కప్పుల నీటిలో వేసి మరిగించండి. ఆ నీరు గంజి లాగా అయ్యేవరకూ మరిగించండి. చల్లారిన తరువాత ఆ నీటిని వడగట్టి తొక్కలు తీసేసి లిక్విడ్ ని ఒక మగ్ లోకి తీసుకోండి. హెయిర్ వాష్ చేసి, కండిషన్ చేసిన తరువాత ఈ లిక్విడ్ ని తల మీద పోయండి. జాగ్రత్తగా జుట్టంతా తడిసేటట్లు పోయండి. ఇంకా తరువాత తల మీద నీరు పోయకండి. ఇలా వారానికి ఒకటి రెండు సార్లు చేయవచ్చు. ఈ మిశ్రమం జుట్టుకి పిగ్మెంటేషన్ ని ఇస్తుంది. ఈ పని చేయడం కూడా చాలా సులువు.బాగా స్ట్రాంగ్ గా కాచిన కాఫీ డికాషన్ చల్లారిన తరువాత ఒక మగ్ లోకి తీసుకోండి. ఈ కాఫీ ని జుట్టంతా తడిసేటట్లుగా పోయండి. ఇరవై నిమిషాలు ఆగిన తరువాత చల్లని నీటితో తలస్నానం చేయండి. షాంపూ చేయకండి. ఇలా వారానికి రెండు సార్లు చేయవచ్చు. ఇది పర్మనెంట్ సొల్యూషన్ కాదు కానీ రెగ్యులర్ యూజ్ వల్ల జుట్టు డార్క్ బ్రౌన్ కలర్ లోకి మారుతుంది.

మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెలో ఒక టేబుల్ స్పూన్ ఉసిరి పొడి వేసి వేడి చేయండి. ఈ పొడి నల్లబడే వరకూ ఇలా చేయండి. ఇది చల్లారిన తరువాత ఈ నూనె తో జుట్టు కుదుళ్ళ నుండీ చివరల వరకూ మసాజ్ చేస్తున్నట్లుగా అప్లై చేయండి. ఒక గంట అలా వదిలేయండి. లేదా రాత్రంతా కూడా అలాగే ఉంచేయవచ్చు. సల్ఫేట్ ఫ్రీ షాంపూ తో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయవచ్చు. ఉసిరికాయ లో ఉండే విటమిన్ సీ, యాంటీ-ఆక్సిడెంట్స్ హెయిర్ ఫాలికిల్స్ దగ్గర ఉండే మెలనిన్ ని ప్రిజర్వ్ చేస్తుంది. దీని వల్ల గ్రేయింగ్ ప్రాసెస్ స్లో అవుతుంది.

# అల్లం తింటున్నారా.. అయితే ఇవి తెలుసుకోండి

సంస్కృతంలో అల్లమును "విశ్వాఔషధ" అని అంటారు. ఇది వాతాన్ని తగ్గిస్తుంది . జీర్ణకరము , విరేచనకారి , కళ్లు , గొంతుకు మంచిది . దీని విరేచనగుణం వలన పేగులలో పురుగులను నాశనం చేస్తుంది . అలా నాశనం అయిన క్రిములు మూత్రము ద్వారా బయటకి విసర్జించబడతాయి. పేగులకు అల్లం మంచి టానిక్ లాగా పనిచేస్తుంది . దీనిని వాడటం వలన ఇటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.అల్లము నందు విటమిన్ం , మరియు విటమిన్ అ , ఫాస్ఫరస్ కొంత మోతాదులో ఉ ంటుంది. భోజనం తీసుకోవడానికి గంట ముందు చాలా చిన్నమొత్తంలో మినరల్ సాల్ట్ , నిమ్మకాయ రసం కొన్ని చుక్కలు , నాలుగు స్పూనుల అల్లం రసం కలిపి లోపలికి తీసుకుంటే ఆకలిని అద్భుతముగా పెంచును. గ్యాస్ సమస్య కూడా పరిష్కారం అగును. దగ్గు , జలుబు , రొంప మొదలయిన సమస్యలతో బాధపడేవారు అల్లం వాడటం వలన సమస్య నుంచి తొందరగా బయటపడతారు. గుండెజబ్బు ఉన్నవారు



తరచుగా అల్లం వాడటం చాలా మంచిది . అన్ని రకాల ఉదరవ్యాధులకు అల్లం చాలా మంచి పరిష్కారం చూపిస్తుంది. అల్లం రసం ప్రతినిత్యం తీసుకోవడం వలన మూత్రసంబంధ సమస్యలు , కామెర్లు , మూలశంఖ , ఆస్తమా , దగ్గు , నీరుపట్టడం వంటి సమస్యలు త్వరగా నయం అగును. ఔషధాలు సేవిస్తూ అల్లంకూడా వాడటం వలన త్వరగా ప్రయోజనం చేకూరును . ఆయుర్వేదం ప్రకారం అల్లాన్ని ప్రతినిత్యం తీసుకోవడం వలన గొంతు , నాలుక సంబంధ సమస్యలకు అద్భుతముగా పనిచేయును . తీవ్రమైన తలనొప్పితో బాధపడుతున్నప్పుడు అల్లంరసం ముక్కులో వేయుచున్న తలనొప్పి తగ్గును. పంటినొప్పితో బాధపడుతున్నప్పుడు పంటిపైన అల్లం ముక్కతో రుద్దిన నొప్పి తగ్గును. సైనసైటిస్ నుంచి కూడా విముక్తి లభించును.

# కాస్త అర్థం చేసుకుంటే చాలు

సుధ ఇంటర్ చదివేటపుడు శ్రీను పరిచయం అయ్యాడు. అతని మాట తీరు ఆమెకు బాగా నచ్చింది. ఇద్దరూ స్నేహితులయ్యారు. శ్రీను చిన్న ప్రైవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాడు. అందరితో మంచిగా ఉంటాడు. ఆడవారి పట్ల గౌరవంగా నడుచుకుంటాడు. ఇది సుధకు బాగా నచ్చింది. రోజులు గడిచే కొద్దీ స్నేహం కాస్తా ప్రేమగా మారింది. ఇద్దరూ ఫోన్లో గంటలకొద్దీ మాట్లాడుకునేవారు. అయితే శ్రీను ధ్యాసలో పడి సుధ చదువు సంగతే మర్చిపోయింది. దాంతో ఇంటర్ ఫెయిల్ అయ్యి ఇంట్లోనే ఉండి పోయింది. కొన్ని రోజులకు వీరి విషయం సుధ వాళ్ళ ఇంట్లో తెలిసింది. పెండ్లంటూ చేసుకుంటే శ్రీనునే చేసుకుంటానని కచ్చితంగా చెప్పింది. కూతురి ఇష్టాన్ని కాదనలేక శ్రీను వాళ్ళ ఇంట్లో మాట్లాడి ఇద్దరికీ పెండ్లి చేశారు. కోరుకున్న వ్యక్తిని పెండ్లి చేసుకుని సుధ సంతోషంగా అత్తారింట్లో అడుగుపెట్టింది. కొన్ని రోజులు అంతా బాగానే ఉంది. సుధకు ఇంటి పనులు చేయడం పెద్దగా రాదు. దాంతో అత్త ఏదో ఒకటి అంటూ ఉండేది. ఇంటి చుట్టుపక్కల వారికి కూడా 'నా కోడలికి ఒక్క పని కూడా రాదు, వంట సరిగా చేయదు' అని చెబుతుండేది. వాళ్ళేమో 'మీ అత్త నీ గురించి అందరికీ ఇలా చెబుతుంది ఏమిటీ' అని సుధను అడిగేవారు. 'మీ అమ్మ నా గురించి బయట వాళ్ళకు ఇలా చెబుతుంది' అంటూ శ్రీను ఇంటికి వచ్చీ రాగానే చెప్పడం మొదలుపెట్టేది సుధ.

పగలంతా కష్టపడి వచ్చిన శ్రీను, సుధ మాటలను పెద్దగా పట్టించుకునేవాడు కాదు. దాంతో భర్త తనను సపోర్ట్ చేయడం లేదని చిరాకు పడేది. ఒకపక్క అత్తపై రోజురోజుకు కోపం పెంచుకుంటుంది. ఇంట్లో గొడవలు కూడా ఎక్కువయ్యాయి. ఈ గొడవల మధ్య శ్రీను నలిగి పోయేవాడు. ఇటు తల్లికి, అటు భార్యకు ఇద్దరికీ సర్ది చెప్పలేక సతమతమయ్యేవాడు. ఇలాంటి పరిస్థితుల్లో సుధ నెల తప్పింది. వాంతులతో బాగా నిరసంగా ఉండేది. దాంతో పుట్టింటికి వెళ్ళిపోయింది. పాప పుట్టే వరకు అక్కడే ఉ ండిపోయింది. పాపకు ఆరో నెలలో తిరిగి వచ్చింది. మళ్ళీ గొడవలు మొదలు. ఇక అప్పటి నుంచి భర్తతో ఎలాగైనా వేరు కాపురం పెట్టించాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది. కానీ శ్రీను మాత్రం ఒప్పుకోవడం లేదు.ఈలోపు కరోనా వైరస్‌తో అందరూ ఇంట్లోనే వుండాల్సి వచ్చింది. శ్రీను ఆఫీసుకు పోయే పరిస్థితి లేదు. పైగా ఇంట్లో చిన్నపాప ఉ ంది. దాంతో చాలా జాగ్రత్తగా ఉండాల్సి వచ్చింది. రోజూ తెలిసిన వారి ఇండ్లకు వెళ్ళి కాసేపు కూర్చొని కబుర్లు చెప్పి వచ్చే అత్త కూడా ఎప్పుడూ ఇల్లు కదలకుండా ఇంట్లోనే ఉ ండేది. దాంతో సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. సుధ ఏదో ఒకటి అనడంతో శ్రీను ఆమెపై చేయిచేసుకునే వాడు. గతంలో అయితే భర్త ఏమైనా అంటే వెంటనే పుట్టింటికి వెళ్ళిపోయేది సుధ. కానీ లాడ్‌డౌన్ వల్ల అక్కడికి వెళ్ళలేదు. అలా మూడు నెలలు గడిచిపోయాయి.ఒకరోజు సుధ, శ్రీను ముందే అతని తల్లిని నానా మాటలూ అంది. అది భరించలేకపోయాడు శ్రీను. ఎంత సర్ది చెప్పాలని చూసినా సుధ అతని మాట వినలేదు. దాంతో చేయి చేసుకున్నాడు. లాక్‌డౌన్ ఎత్తివేయడంతో ఇక వేరుకాపురం పెడితే తప్ప తిరిగి రానని చెప్పి సుధ పాపను తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయింది. పుట్టింట్లో పరిస్థితి అతంత మాత్రమే. తండ్రి లేదు. తల్లి కష్టపడి పిల్లల్ని పెంచుతుంది. ఇంట్లో సుధనే పెద్దది. ఇంకా ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. వాళ్ళకు పెండ్లి చేయాలి. పెద్ద కూతురు ఇలా పుట్టింట్లో ఉంటే ఎలా అని ఆమె దిగులు. ఇదంతా గమనించిన పక్కింటి వాళ్ళు సుధను ఐద్వా లీగల్‌సెల్‌కు తీసుకొచ్చారు.లీగల్ సెల్ సభ్యులు మాట్లాడుతూ..."చూడు సుధ నువ్వు అనవసరంగా సమస్య



పెద్దది చేసుకుంటున్నావు. ఏ ఇంట్లో అయినా ఇలాంటి సమస్యలు సాధారణంగా వస్తుంటాయి. చిన్న చిన్న విషయాలకే గొడవలు పెట్టుకుని పుట్టింటికి వస్తే ఎలా. నీకు వేరు కాపురం పెట్టాలని ఉంది. వేరుగా ఉంటే హాయిగా ఉండొచ్చు అనుకుంటున్నావేమో. నీ ఆలోచన కరెక్టు కాదు. మీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. పైగా ఇప్పుడు కరోనా వల్ల పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. అక్కడ మీ అత్త ఒక్కటే ఉంటుంది. మీరు వేరుగా ఉంటే మీకోసం, మీ అత్త కోసం వేరు వేరు ఇండ్లు తీసుకోవాలి. రెండు అద్దెలు కట్టాలి. ఇంకా ఎన్ని ఖర్చులు ఉ ంటాయి. ఇవన్నీ భరించడం నీ భర్త వల్ల అవుతుందా? ఒక్కసారి ఆలోచించుకో...వేరుకాపురం వల్ల ఆర్థిక సమస్యలు మరీ ఎక్కువవుతాయి. మీ మధ్య గొడవలు ఇంకా పెరుగుతాయి తప్ప తగ్గవు. పరిస్థితులను బట్టి సర్ధుకు పోవడం నేర్చుకోవాలి. మీ అత్త ఎవరితోనో అంటుంటే వాళ్ళు వచ్చి నీతో చెబుతున్నారు. వాళ్ళ మాటలు నమ్మి నువ్వు మీ అత్తపై కోపం పెంచుకుంటున్నావు. దీని వల్లనే కాదా ప్రేమించి పెండ్లి చేసుకున్న శ్రీనుకీ, నీకు మధ్య గొడవలు. చిన్న వయసులో ప్రేమించి పెండ్లి చేసుకున్నావు. ఇప్పుడు ఓ బిడ్డకు తల్లివి. కాస్త ఆలోచించి నడుచుకో. లేని పోని సమస్యలు తెచ్చుకోవద్దు'' అంటూ సుధకు నచ్చజెప్పారు.సుధ మాట్లాడుతూ... "మీరు చెప్పింది కూడా నిజమే. కానీ ఆయన నాతో సరిగా మాట్లాడడు. పైగా ఎప్పుడూ వాళ్ళ అమ్మకే సపోర్ట్ చేస్తాడు. నన్ను కొడతాడు. సరదాగా బయటకు వెళదామన్నా తీసుకెళ్ళడు. ఆయన అలా ఉంటే నేను అక్కడ ఉండలేను'' అంది."ఎవరికైనా కోరికలు ఉండడం సహజం. భార్యగా అతనితో సరదాగా ఉండాలనుకుంటున్నావు. అందులో తప్పేమీ లేదు. అయితే ప్రస్తుతం పరిస్థితులు బాగోలేవు. బయట కరోనా వైరస్ భయం పోలేదు. ఇలాంటప్పుడు బయటకు వెళ్ళడమంటే కష్టమేకదా. ఈ విషయం నీకు మాత్రం తెలియదా? కొన్ని రోజులు ఓపిక పట్టు. అప్పుడు నీ భర్త కచ్చితంగా మారతాడు. వేం అతనితో మాట్లాడతాం. అలాగే అతను రోజంతా కష్టపడి వస్తాడు. నువ్వు వచ్చీ రాగానే సమస్యలన్నీ అతనికి చెబితే చిరాకు వస్తుంది. ఇటు నీకూ అటు తల్లికీ చెప్పలేక శ్రీను ఇబ్బంది పడుతున్నాడు. నీ భర్తకు ప్రశాంతత లేకపోతే అతను నీతో సంతోషంగా ఎలా ఉంటాడు. కాబట్టి సమయానికి తగ్గట్టు నడుచుకోవడం తెలుసుకో" అన్నారు లీగల్‌సెల్ సభ్యులు.దానికి సుధ "మీరు చెప్పినట్టు చేస్తాను. కానీ ఆయన పద్దతి కాస్త మార్చుకుంటే బాగుంటుంది. చీటికి మాటికి కొడుతుంటాడు" అంది.లీగల్ సెల్ సభ్యులు శ్రీనుని పిలిపించి మాట్లాడితే... "మేడమ్ నాకు వచ్చే ఆదాయం తక్కువ. అందులోనే అన్ని ఖర్చులు చూసుకోవాలి. సుధ ప్రతి విషయానికీ గొడవలు పెట్టుకుంటుంది. ఎప్పుడూ వేరు కాపురం పెడదాం అంటుంది. వేరు కాపురం అంటే మాటలు కాదు. అది నావల్ల కాదు. ఇవన్నీ చెబితే తను అర్థం చేసుకోదు. అందుకే నాకు కోపం వస్తుంది. కోపం వచ్చినప్పుడు కొడతాను, అలిగి పుట్టింటికి వెళుతుంది'' అని చెప్పుకొచ్చాడు."ఏది ఏమైనా మీరు ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. భార్య చిన్న చిన్న కోర్కెలు తీర్చడం భర్తగా నీ బాధ్యత. పైగా మీ ఇద్దరి వయసు కూడా చిన్నదే. అప్పుడప్పుడు నీతో కలిసి సరదాగా బయటకు వెళ్ళాలని సుధకు ఉంటుంది. నువ్వు కష్టపడుతున్నావు. కానీ ప్రశాంతత లేదు. వారంలో కనీసం ఒక్క పూట సుధను, పాపను తీసుకుని అలా బయటకు వెళ్ళు. పైగా కరోనా వల్ల చాలా రోజుల నుండి కేవలం ఇంటికే పరిమితం కావల్సి వచ్చింది. అందుకే ఇప్పటికైనా మీ ఇంటి దగ్గరిలోనే అలా బయటకు వెళ్ళి కాసేపు కబుర్లు చెప్పుకోండి చాలు. అప్పుడు నీ సమస్య కొంత వరకైనా పరిష్కారమవుతుంది. మీ అమ్మ ఇంట్లో ఉ ండడం వల్లనే నువ్వు తనతో ప్రేమగా ఉండడం లేదనుకుంటుంది సుధ. అందుకే వారిద్దరి మధ్య ఇన్ని గొడవలు. కాబట్టి ముందు సుధలో ఆ ఆలోచన రాకుండా చెయ్యి. భార్యకు కాస్త సమయం కేటాయించు. ఎంత కోపం వచ్చినా చేయి చేసుకోవడం తప్పు. భర్తగా భార్యకు ఓపిగ్గా సర్ది చెప్పడం నీ బాధ్యత. నువ్వు ఆమెను కొట్టే కొద్దీ ఆ కోపం నీ తల్లిపై చూపుతుంది. కాబట్టి నీ పద్ధతి కూడా మారాలి. మేము సుధతో మాట్లాడాం. నువ్వు కాస్త ఆమెతో ప్రేమగా ఉంటే చాలు. సమస్యలన్నీ పరిష్కారమవుతాయి" అన్నారు లీగల్ సెల్ సభ్యులు.

ఇద్దరూ లీగల్‌సెల్ సభ్యులు చెప్పిన ప్రకారమే చేస్తామన్నారు. సుధ పాపను తీసుకుని శ్రీనుతో కలిసి అత్తారింటికి వెళ్ళింది. ప్రస్తుతం ఇద్దరూ సంతోషంగా ఉంటున్నారు. శ్రీను అప్పుడప్పుడు సుధను తీసుకొని బయటకు వెళుతున్నాడు. దాంతో అత్త ఏమన్నా సుధ పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పుడు సుధకు మూడో నెల. ఇద్దరూ పుట్టబోయే బిడ్డ గురించి ఆలోచించుకుంటూ సంతోషంగా ఉన్నారు.



# సినిమా






## కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' ఫస్ట్ లుక్ రిలీజ్

'క' సినిమాతో ఈ ఏడాది సూపర్ హిట్ అందుకున్నాడు యువ నటుడు కిరణ్ అబ్బవరం. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా.. రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు కిరణ్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా' ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీతో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. అతడి కోపం.. అతడి ప్రేమ.. ప్రేమ చాలా గొప్పది కానీ అది ఇచ్చే బాధే భయంకరంగా ఉంటుంది అంటూ ఉన్న ఈ పోస్టర్‌లో కిరణ్ మాస్ లుక్‌లో కనిపిస్తున్నాడు. ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు



## బాలకృష్ణ 'డాకు మహారాజ్' నుంచి సెకండ్ సింగిల్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను కూడా అమెరికాలో నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే విడుదల తేదీ దగ్గరపడడంతో వరుస అప్‌డేట్స్ ఇస్తుంది చిత్రయూనిట్. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ ది రేజ్ ఆఫ్ డాకు అనే పాటను విడుదల చేయగా.. యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. అయితే తాజాగా రెండో సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి చిన్ని అనే సెకండ్ సింగిల్‌ను డిసెంబర్ 23న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.

## నో యాక్షన్.. నో రిలీజ్



టాలీవుడ్‌లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించిన ముంబై భామల్లో టాప్‌లో ఉంటుంది పూజాహెగ్డే ఒక లైలా కోసం, ముకుందా సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన ఈ భామ మరోవైపు తమిళం, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతోంది. ప్రతీ ఏడాది చేతినిండా ప్రాజెక్టులతో బిజీగా ఉండే పూజాహెగ్డేకు 2024 మాత్రం మరిచిపోలేని సంవత్సరంగా మిగిలిపోతుందనే చెప్పాలి. ఎందుకంటే ఈ ఏడాది పూజాహెగ్డే నటిస్తోన్న ఒక్క సినిమా కూడా విడుదల కాలేదు. సల్మాన్ ఖాన్‌తో నటించిన కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ 2023 ఏప్రిల్‌లో విడుదలైంది. అప్పటి నుంచి ఈ భామ నుంచి కొత్త సినిమా ఏం విడుదల కాలేదు. ఈ లెక్కన ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే పూజాహెగ్డేకు 2024 జీరో ఇయర్‌గా మిగిలిపోయిందనే చెప్పాలి. పూజాహెగ్డే ప్రస్తుతం దేవా, సూర్య 44, దళపతి 69 సినిమాల్లో నటిస్తోంది. దీంతోపాటు హాయ్ జవాని తో ఇష్క్ హెూనా హై సినిమాలో నటిస్తోంది. వీటిలో దేవా, సూర్య 44 పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. దళపతి 69, హాయ్ జవాని తో ఇష్క్ హెూనా హై షూటింగ్ దశలో ఉన్నాయి. 2020లో త్రివిక్రమ్-అల్లు అర్జున్ కాంబోలో వచ్చిన అల వైకుంఠపురంలో సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత వచ్చిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రాధేశ్యామ్ బోల్తా కొట్టగా.. బీస్ట్ యావరేజ్ టాక్ తెచ్చుకుంది. మళ్లీ సూపర్ హిట్ కొట్టారనే కసితో వరుస సినిమాలతో బిజీగా మారింది.



## వెంకీని ఫాలో అవుతున్న మీనాక్షిచౌదరి

### సూపర్ కూల్‌గా మీను ఫుల్ లిరికల్ వీడియో సాంగ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మీను సాంగ్ ప్రోమో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, ప్రణవి ఆచార్య పాడారు. మీనాక్షి చౌదరి వెంకీను ఫాలో అవుతూ సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. వెంకీ నుంచి అభిమానులు కోరుకునే ఎలిమెంట్స్‌తో సాగుతున్న ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే సాంగ్ లాంచ్ చేయగా.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ దూసుకెళ్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# కేటీఆర్‌కు భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

వ్యవహారంలో ఏబీసీ తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్.. హైకోర్టులో నేడు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం ఇరువర్గాల వాదనలు వినింది. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం, తెలంగాణ ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో కేటీఆర్ ఎక్కడా లబ్ధి పొందలేదని న్యాయస్థానానికి సుందరం తెలిపారు. రాజకీయ కుట్రలో భాగంగానే ఏసీబీ కేసు నమోదు చేసిందని, ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి అసలు ఆధారాలే లేవని చెప్పారు. కేటీఆర్ లబ్ధి చేకూరినట్లు ఎక్కడా నిరూపితం కాలేదని చెప్పారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం కేటీఆర్‌ను వారం రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.

**కేటీఆర్ తరఫు వాదనలు ఇవే..**

2023 అక్టోబర్‌లో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారమే %ఖీజుూ%కి చెల్లించారు.

అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుంది?

పబ్లిక్ సర్వెంట్ నేరపూరితంగా ప్రవర్తిస్తే పీసీ యాక్ట్ పెట్టాలి. కానీ ఫార్ములా–ఈ కార్ రేసింగ్‌లో నేరపూరిత దుష్ప్రవర్తన ఎక్కడా జరగలేదు.

అందుకే 13(1)%ఖ%, 409 అనే సెక్షన్‌లు వర్తించవు.

ఫార్ములా రెస్ అగ్రిమెంట్ జరిగిన 14 నెలల తర్వాత కేసు పెట్టారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన గురించి ఏసీబీకి ఏం సంబంధం?

ఎన్నికల నిబంధనల ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ పరిశీలించాలి, కానీ ఏసీబీకి సంబంధం లేదు.

రేస్ కోసం నిర్వాహకులకు నిధులు చెల్లిస్తే, కేటీఆర్ మీద కేసు ఎందుకు పెట్టారు.

ఈ విషయంలో కేటీఆర్ ఎక్కడ లబ్ధి పొందారు?, ప్రాథమిక దర్యాప్తు జరపకుండా కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధం.

అఫెన్స్ జరిగిందని తెలిసిన మూడు నెలలలోపే కేసు రిజిస్టర్ చేయాలి. కానీ 11నెలల తర్వాత నమోదు చేశారు.



లలిత కుమార్ వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్‌ను ప్రస్తావించిన కేటీఆర్ న్యాయవాది

సీజన్ 10 నిర్వహణకు ఒప్పందం కుదుర్చుకున్న స్పాన్సర్ వెనక్కి తగ్గారు.

రేస్ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకూడదనే అప్పటి ప్రభుత్వం రంగమైలోకి దిగింది.

అందులో భాగంగానే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసింది.

పీసీ యాక్ట్‌లో డబ్బులు ఎవరికి వెళ్లాయో వాళ్లని నిందితులుగా చేర్చాలి. కానీ ఇక్కడ డబ్బులు చేరింది %ఖీజుూ% సంస్థకు. ఖీజుూ% సంస్థను అసలు నిందితుడిగా చేర్చలేదు, ఇది కరప్షన్ కేస్ ఎలా అవుతుంది, పీసీ యాక్ట్ 13(1) ఎలా వర్తిస్తుంది?

**ప్రభుత్వం తరఫు వాదనలు..**

ఎఫ్ఐఆర్ ద్వారానే దర్యాప్తు జరుగుతోంది, ప్రతి విషయం ఎఫ్ఐఆర్‌లో ఉండదన్న ఏజీ సుదర్శన్ రెడ్డి

దర్యాప్తులో అనేక విషయాలు బహిర్గతం అవుతాయి. ప్రాథమిక విచారణ జరిగాకే కేసు నమోదైంది.

రెండు నెలల క్రితం %హీూఖణ% చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఫిర్యాదు చేశారు.

విచారణకు గవర్నర్ కూడా అనుమతించారు, దానికి సంబంధించిన పేపర్లు ఉన్నాయా అని అడిగిన హైకోర్టు

గవర్నర్ అనుమతి పత్రాలను న్యాయమూర్తి సమర్పించిన ఏజీ సుదర్శన్ రెడ్డి

దర్యాప్తులో ఎవరెవరి భాగస్వామ్యం ఉందో వారి పేర్లు బయటకు వస్తాయన్న ఏజీ

విదేశీ కంపెనీకి ప్రజధనం బదిలీ అయ్యింది.

ప్రాథమిక దర్యాప్తు జరగకుండానే %ఖీ×=% నమోదు చేశారనేది అవాస్తవం. ప్రాథమిక దర్యాప్తు జరిగింది.

అగ్రిమెంట్ లేకుండానే రెండు దఫాలో డబ్బులు పంపారు.

2023 అక్టోబర్ 3, 11 తేదీల్లో డబ్బులు పంపారు. అప్పటికి అగ్రిమెంట్ జరగలేదు.

2023 అక్టోబర్ 30న రెండో అగ్రిమెంట్ చేసుకున్నారు. డబ్బులు పంపింది ఈ అగ్రిమెంట్ కోసమే.

మొదటి అగ్రిమెంట్‌ను 2023 అక్టోబర్ 27న రద్దు చేసుకున్నారు.

ఒకవేళ ప్రభుత్వానికి భారీ లాభం వస్తే స్పాన్సర్ వెనక్కి వెళ్లడు.

%ఖీజుూ%కు డబ్బుల చెల్లింపులో అక్రమాలు జరిగాయి.

%ఎవీణూ% ఇందులో భాగస్వామి కాకున్నా రూ.55 కోట్లు చెల్లించింది.

ఇందులో కేటీఆర్‌కు ఎలాంటి లబ్ధి చేకూరిందని ఏజీని ప్రశ్నించిన న్యాయమూర్తి

ఎవరెవరికి ఎలాంటి లబ్ధి చేకూరిందనేది దర్యాప్తులో తేలుతుందన్న ఏజీ

ప్రభుత్వానికి ఎన్ని కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందనేది పూర్తి దర్యాప్తు జరిగితేనే తెలుస్తుంది.

అగ్రిమెంట్‌కు ముందే చెల్లింపులు జరిపారు, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న టైమ్‌లో అగ్రిమెంట్ చేసుకున్నారు.

ప్రాథమిక దర్యాప్తును గవర్నర్ దృష్టికి తీసుకెళ్తే అనుమతి ఇచ్చాకే %ఖీ×=% నమోదు చేశారు.

పిటిషనర్ సమర్పించిన సుప్రీంకోర్టు తీర్పు కాపీలన్నీ ట్రైల్ ముగిసిన తర్వాత ఇచ్చిన తీర్పులు

డబ్బులు పంపడంలో కేటీఆర్ సూత్రధారుడు, గత ప్రభుత్వంలో ఆయన మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారు.

డబ్బులు పంపాలని ఫైల్‌పై సంతకం చేసింది కేటీఆరే. ఈ కేసులో 409 సెక్షన్ వర్తిస్తుంది.

డబ్బులు పంపే సమయానికి అసలు అగ్రిమెంట్ లేదు.

రూ.56 కోట్లు ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌కు సమాచారం లేకుండానే %ఖీజుూ%కు పంపారు.

క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి వీలు లేదు.

%ఖీ×=% నమోదు చేసిన తర్వాతి రోజే క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌కు అర్హత లేదు.

# మాకో ఇల్లు కావాలి.. పొలిటికల్ సినిమా స్టార్ట్..

-మొదటిపేజీ తరువాయి

తమవారి కోసం పైరవీలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కమిటీల ఏర్పాటు పూర్తయ్యింది. కానీ.. అసలు సమస్య ఇక్కడే వచ్చింది. గ్రామాల విషయం పక్కనబెడితే.. పట్టణాల్లో ఈ కమిటీలో కౌన్సిలర్లు, కార్పోరేటర్లు కీలకంగా మారారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే చాలామంది కౌన్సిలర్లుగా ఉన్నారు. కొన్నిచోట్ల బీజేపీ వారు ఉన్నారు. కమిటీల్లో వారు ఉండటాన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. వారిపై పైచేయి సాధించడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.కొన్ని చోట్ల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. అలాంటి చోట కాంగ్రెస్, బీఆర్ఎస్ లీడర్లు కాంప్రమైజ్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. తాను కౌన్సిలర్ కాబట్టి.. తమ అనుచరులకు కొన్ని, అధికారం మీది కాబట్టి మీకు కొన్ని అని ఇండ్లను పంచుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. తొలి దశలో తక్కువ ఇండ్లు వస్తున్నాయి. లబ్ధిదారులు ఎక్కువమంది ఉన్నారు. ఈ నేపథ్యంలో.. ఇండ్ల కోసం నాయకుల చుట్టూ తిరుగుతున్నారు.చాలాచోట్ల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సమస్యగా మారబోతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల కమిటీల ఏర్పాటు విషయంలోనే గొడవలు అయ్యాయి. కాంగ్రెస్ కాకుండా వేరే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు కమిటీల్లో చోటు ఇవ్వడంపై ఘర్షణలు జరిగాయి. అలాంటి పంచాయితీలు కలెక్టర్ల దగ్గరకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. కానీ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే కమిటీలు ఏర్పాటు చేస్తామని అధికారులు స్పష్టంగా చెబుతున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపికపై ఉత్కంఠ నెలకొంది.ఇప్పటికే అన్ని జిల్లాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. 30 – 35 ప్రశ్నల ఆధారంగా వివరాలను సేకరించి.. ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తున్నారు. అన్ని కోణాల్లో వివరాలను క్రోడీకరించి అసలైన అర్హులకే స్కీమ్ ను వర్తింపజేయనున్నారు. గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. గ్యారెంటీ పథకాల కోసం మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 82,82,332 అప్లికేషన్లు అందాయి. భారీ సంఖ్యలో దరఖాస్తులు రావటంతో వీటి వడపోత ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్ గా మారింది.

# కరీంనగర్ కాంగ్రెస్ లో విభేధాలు

**కరీంనగర్ :** కరీంనగర్ కాంగ్రెస్‌లో విభేదాలు బయటపడ్డాయి. అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి పురుమళ్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం ప్రభాకర్ తీరుపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా పార్లమెంట్ ఇన్ చార్జి వెలిచాల రాజేందర్ రావుపై కూడా విమర్శలు చేశారు. డీసీసీ కార్యాలయంలో కార్యకర్తలతో రహస్యంగా సమావేశమై పార్టీ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేయడం కాంగ్రెస్ లో కలకలం సృష్టిస్తుంది.అసెంబ్లీ ఎన్నికల ముంగిట బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరి చివరి నిముషంలో టికెట్టు దక్కించుకున్న పురుమల్ల శ్రీనివాస్ మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి కూడా దూరంగా ఉండిపోయారన్నది బహిరంగ సత్యం. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో పురుమల్ల ప్రాధాన్యత రోజురోజుకు తగ్గిపోయిన సంగతి అనేక సందర్భాల్లో తేటతెల్లమైంది.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ కు సన్నిహితంగా ఉంటూ వచ్చిన పురుమల్ల శ్రీనివాస్ తనకు తన నియోజకవర్గంలో, పార్టీలో గాని ఎటువంటి ప్రాధాన్యత దక్కడం లేదంటూ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు నగరానికి వచ్చిన సందర్భంగా సమాచారం అందజేసేలా చూస్తున్నానని.. మంత్రి పొన్నం ప్రభాకర్ సహా ఇతర మంత్రులు, ముఖ్య నేతలెవరు వచ్చినా కూడా నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు మాటమాత్రంగా కూడా ఇవ్వడం లేదంటూ మదనపడుతూ వస్తున్నారు.పురుమల్ల శ్రీనివాస్ ను నమ్మి ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ కూడా ఇప్పుడు ఆయనతో కలిసి నడిచేందుకు కూడా ఆసక్తి చూపకపోవడాన్ని పురుమల్ల జీర్ణించుకోలేక పోయారు. ఇటీవల జరిగిన ప్రజాపాలన సంబరాల సందర్భంగా కూడా పురుమల్ల శ్రీనివాస్ కు సమాచారం లేకపోవడంతో ఇన్ చార్జి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూచన మేరకు చివరి నిముషంలో నగర అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తానే చొరవ తీసుకొని సమావేశం నిర్వహించాల్సి వచ్చింది. దీంతో అసలు ఏం జరుగుతుందో. తెలియక తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న పురుమల్ల ఎట్టకేలకు తన మనసులో మాట కార్యకర్తల ముందు పెట్టాలనే నిర్ణయంతో డీసీసీ కార్యాలయంలో లంచ్ మీటింగు ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది అసలు.. ఉజ్వల పార్కు టెండర్ ఎవరికి దక్కింది... చేగుర్తి ఇసుక క్వారీ ఎవరికి దక్కింది... ఊటూరు ఇసుక క్వారీలో ఏం జరుగుతోంది.. మినరల్ ఫండ్ కింద మూడు కోట్ల రూపాయలను కేవలం ఒక చోటనే ఎందుకు పెట్టాల్సి వచ్చింది... ఇంకా చాలా ఉన్నాయి. బయటకు తీయాలంటే.... అంగబలం, అర్థబలం ఉందని విచ్చలవిడిగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదు... ఈ అన్యాయాలను.. అక్రమాలను ఇకపై సహించబోం... అంటూ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ నిప్పులు చెరిగారు.అధికార పార్టీలో కీలక నేతగా ఉన్న పురుమల్ల శ్రీనివాస్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించినవేనని కార్యకర్తలు చెబుతున్నారు. నియోజకవర్గ ఇన్ చార్జిగా తనకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని.. ప్రొటోకాల్ కూడా పాటించడం లేదని, కార్యకర్తలకు కూడా పనులు జరగడం లేదని, తాము ఎక్కడకు పోవాలి.. ఎవరిని కలువాలన్నది కూడా అర్థం కాకుండా పోయిందంటూ పురుమల్ల వాపోయారు.ఎవరు వస్తారో తెలియదు.. ఎవరు పోతారో తెలియదని, నేతలు వచ్చినప్పుడు సమాచారం ఇస్తే పది మంది కార్యకర్తలు వచ్చి నాయకుల వెన్నంటి ఉంటేనే కదా పార్టీలో ఉత్సాహం కనబడేది, ఎవరికి వారే యమునా తీరేలా ఉంటే మరోసారి నగరంలో పార్టీ ఎలా బలపడుతుందని అంటున్నారు.. ఇక్కడ పార్టీని పట్టించుకోరని, పని చేస్తానంటే తనకు సహకరించరని కార్యకర్తలు దయనీయ స్థితిలో ఉన్నా ఎవరూ పట్టించుకోరని పురుమల్ల శ్రీనివాస్ తన ఆవేదన వెళ్ళగక్కారుఅన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్టుగా కరీంనగర్ కార్యకర్తల పరిస్థితి ఉందని పురుమల్ల వాపోయారు. నామినేటెడ్ పదవులు ఎవరికి వస్తున్నాయో కూడా తెలియదన్నారు. ఏడాది క్రింద సుడా చైర్మన్ ఇచ్చారు.. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఇచ్చారు.. డైరెక్టర్ పదవులను కూడా భర్తీ చేస్తే పది మందికి లాభం జరిగేది.. మార్కెట్ కమిటీ ఇప్పటికీ పెండింగ్ పెట్టారు.. అదీ కూడా నియమిస్తే మరో పది మందికి అవకాశం లభించేది కదా...గిద్దె పెరుమాళ్ళ గుడి, సాయి బాబా, బ్రహ్మంగారి గుడి, వెంకటేశ్వర దేవస్థానం సహా అనేక చోట్ల నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తే ఈ రోజు నగరంలో కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉండేవారంటూ పురుమల్ల గుర్తు చేశారు. తన పొరపాట్లు ఉంటే చెప్పాలని.. సరిదిద్దుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానంటూ సంకేతాలు ఇచ్చారు.నగరానికి మంజూరైన 3 కోట్ల రూపాయలలో తలా పది లక్షలు కేటాయిస్తే కార్యకర్తలు సంతోషించే వారని.. అలా కాకుండా మల్కాపూర్ వద్ద కేవలం ఒక ప్రైవేటు నిర్మాణం అవసరాల కోసం 2.70 కోట్ల రూపాయలు కేటాయించడం ఎంత వరకు సమంజసమని పురుమల్ల సూటిగా ప్రశ్నించారు. బాలాజీ ఫంక్షన్ వద్ద పనులు పెట్టారని.. కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా ఎవరికీ తెలియకుండా ఇలా చేయడం సమంజసం కాదని పురుమల్ల ఎత్తిచూపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ రెండుసార్లు పార్లమెంట్, రెండుసార్లు అసెంబ్లీకి చేశారని.. ఆ సమయంలో నియోజకవర్గ సమావేశాలకే మంత్రి పొన్నమే సభాధ్యక్షత వహించారని పురుమల్ల శ్రీనివాస్ గుర్తు చేశారు. మరి ఏడాదికాలంగా ఇక్కడ జరుగుతున్న సమావేశాల్లో తనకు ఎందుకు ఆ బాధ్యత అప్పగించడం లేదని ఆయన పార్టీ నాయకత్వాన్ని నిలదీశారు. పొన్నం ఇన్ చార్జిగా ఉన్న సమయంలో వేరే వాళ్ళు అధ్యక్షత వహించలేదు కదా అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ప్రజాపాలన సంబరాల సమావేశంలోనూ తానే అధ్యక్షత వహించాల్సి ఉండేనని వాపోయారు.కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి తాను పోటీ చేస్తే పార్టీ నేతలెవరూ తనకు సహకరించలేదని పురుమల్ల సంచలన ఆరోపణలు చేశారు. గంగుల కమలాకర్ కోసం కేసీఆర్, కేటీఆర్.. బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం మోడి ప్రచారం చేస్తే తనకు రేవంత్ రెడ్డి కాకుండా చత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రిని పంపించారని పురుమల్ల వాపోయారు. ఆ సమయంలో ఆయన ప్రచారానికి రావల్సిన అవసరమే లేదని.. రేవంత్ రెడ్డి వస్తే పరిస్థితి వేరేగా ఉండేదని.. వేరే కారణాల వల్ల రాలేకపోయారన్నారు.పార్టీ కోసం దశాబ్దాలుగా శ్రమిస్తూ వస్తున్న వారిని గుర్తించి పదవులు కట్టబెట్టాలంటూ పురుమల్ల శ్రీనివాస్ సూచించారు. డీసీసీ అధ్యక్ష పదవిని వెలిచాల రాజేందర్ రావుకు కాకుండా పార్టీ కోసం కష్టపడుతున్న వారిలో ఎవరో ఒకరికి ఆ పదవిని ఇవ్వాలంటూ పురుమల్ల సూచించారని తెలుస్తోంది.

## ఫార్ములా - ఈ రేస్‌పై రేవంత్ రెడ్డి చెప్పింది శుద్ధ అబద్ధం

-మొదటిపేజీ తరువాయి

పచ్చి అబద్దాలు మాట్లాడారు. రేసింగ్‌పై చర్చ జరపండి.. నిజనిజాలు ప్రజలకు తెలుస్తాయి. తప్పు చేస్తే చెప్పండి.. అన్ని విషయాలు ప్రజలకు తెలియాలని బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌ను కలిసి అడిగాం. ఇవాళ సభలో అడిగాం. కానీ రేవంత్ రెడ్డి భయపడుతున్నారు. మేం మాట్లాడుతాం అంటే ఆయనకు భయమెందుకు. మమ్మల్ని బయటకు పంపి.. రేవంత్ రెడ్డి ఫార్ములా ఈ రేసింగ్ మీద చర్చించారు. మాకు అవకాశం ఇవ్వలేదు. సీఎం చెప్పింది కూడా శుద్ధ అబద్దం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఫార్ములా ఈ రేసింగ్ వల్ల రాష్ట్రానికి రూ. 600 కోట్లు నష్టం జరిగేది అని సీఎం రేవంత్ రెడ్డి అసత్యం చెప్పే ప్రయత్నం చేశారు. కానీ 2023 డిసెంబర్ 22న ఏవీవీ ఫార్ములా కంపెనీ.. ప్రస్తుత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్‌కు లేఖ రాశారు. మిగతా 50 శాతం చెల్లించకపోవడం కారణంగా ఫార్ములా ఈ రేసింగ్ రద్దు చేసుకుంటున్నామని వారు లేఖ రాశారు. మొదటి 50 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే చెల్లించాం. మిగతా 50 శాతం.. అంటే 45 లక్షల పౌండ్స్ చెల్లించలేదు. దీని వాల్యూ రూ. 47 కోట్లు అవుతుంది. మూడో విడత కింద 45 లక్షల పౌండ్లు చెల్లించకపోవడం వల్ల అగ్రిమెంట్ రద్దు చేసుకుంటున్నామని లేఖ రాసింది. రూ. 45 కోట్లు చెల్లిస్తే.. రాష్ట్రానికి రూ. 600 కోట్ల లాభం వచ్చేది. రేవంతేమో రూ. 600 కోట్ల నష్టం జరిగేది అని అబద్ధాలు మాట్లాడుతున్నారు. అప్పటికే జరిగిన ఈ కార్ రేసింగ్ వల్ల రాష్ట్రానికి రూ. 600 కోట్ల లాభం జరిగిందని నీల్సన్ అనే సంస్థ తెలిపింది. రేసింగ్ నిర్వహించిన సంస్థకు హెచ్ఎండీఏ నుంచి చెల్లింపులు జరిగాయి. చెల్లింపుల్లో ప్రొసీజర్స్ లాప్స్ మాత్రమే జరిగి ఉండొచ్చు. నిధుల చెల్లింపుల్లో ఇర్రెగ్యులారిటీ తప్ప.. ఇల్లీగల్ మాత్రం లేదు. ఫార్ములా %–% ఈ కార్ రేసింగ్ వల్ల తెలంగాణ ప్రతిష్ట పెరిగింది. తమిళనాడు ప్రభుత్వం ఫార్ములా –4 నిర్వహించి రూ. 140 కోట్లు ఖర్చు పెట్టింది. చంద్రబాబు ప్రభుత్వం రూ. 103 కోట్లు ఖర్చు పెట్టి ఆఫ్రో ఏసియన్ గేమ్స్ నిర్వహించింది. ఫార్ములా రేసింగ్ నిర్వహించేందుకు 192 దేశాలు పోటీ పడ్డాయి. రేసింగ్ కోసం మొదటి దఫాలో రూ. 30 కోట్లు ఖర్చు పెడితే రూ. 71 కోట్లు రాష్ట్ర ఖజానాకు వచ్చింది అని హరీశ్‌రావు తెలిపారు.

**కేటీఆర్‌పై పెట్టింది డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయింది**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు డొల్ల కేసు అని తొలి అడుగులోనే తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ రోజు రేవంత్ రెడ్డి అక్రమంగా బనాయించిన కేసును ప్రాథమికంగా పరిశీలించిన హైకోర్టు.. అరెస్టు చేయొద్దని ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఈ కేసులో తొలి అడుగులోనే కేటీఆర్ నైతిక విజయం సాధించారు. కేటీఆర్‌కు అభినందనలు తెలియజేస్తున్నా. ఇది డొల్ల కేసు అని మొదటి అడుగులోనే స్పష్టమైందని హరీశ్‌రావు తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ నెల 30వ తేదీ వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దని ఆదేశించింది. అయితే ఈ కేసును విచారణ కొనసాగించవచ్చని ఏసీబీకి సూచించింది. అలాగే కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.

## హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో వారు బలి

-మొదటిపేజీ తరువాయి



అసెంబ్లీలో కాదు, కోర్టులో తేల్చుకోవాలని సలహా ఇచ్చారు. హెచ్ఎమ్‌డీఏ భాగస్వామ్యం కాకున్నా.. దాని ఖాతా నుంచి ఆర్థికపరమైన అనుమతులు లేకుండానే రూ.54.88 కోట్లు చెల్లించేలా కేటీఆర్ ఒత్తిడి తెచ్చారన్నారు. ఆధారాలు కనిపిస్తున్నా.. అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయిస్తున్నారని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా కాంగ్రెస్ అక్రమంగా కేసులు బనాయించట్లేదని తెలిపారు. రేసింగ్ స్కాంలో నిబంధనల ప్రకారం గవర్నర్ అనుమతి తీసుకునే అధికారులు ముందుకెళ్తున్నారని చెప్పారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు ఫండ్స్ మంజూరు ఎలా చేస్తారని ప్రశ్నించారు. హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారన్నారు. నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో విదేశాలకు నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయ పన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా పన్ను చెల్లించాల్సి వచ్చిందన్నారు. నిబంధనలను కాదని మూడేళ్లలో రూ.600 కోట్లు చెల్లించేలా ఒప్పందం కేటీఆర్ అనుమతితోనే జరిగిందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ ఫార్ములా ఈకారు రేసు కోసం 2.8 కి.మీల ప్రత్యేక ట్రాక్‌ను ఏర్పాటు చేశారన్నారు. నిబంధనలను అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టడం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని పెంచడమా అని నిలదీశారు. బీఆర్ఎస్ నేతల దోపిడీతోహైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని వ్యాఖ్యలు చేశారు.

**ఫార్ములా ఈరేస్ కేసుపై కేటీఆర్ ఏమన్నారంటే**

బీఆర్ఎస్ నేతలు ఏం చేసినా వారి స్వలాభం కోసమే? అని.. తెలంగాణ, హైదరాబాద్ కోసం కాదని ఈ అక్రమాలే నిరూపిస్తున్నాయన్నారు. ఫార్ములా ఈ కారు రేసు పేరుతో నిధులు గోల్‌మాల్ చేసి ఇప్పుడు సుద్దపూసగా మాట్లాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఛీకొట్టి గద్దె దింపినా ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలతో కేటీఆర్ బెదిరింపుల వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కేసులో అధికారులకు సహకరించాల్సిన కేటీఆర్ అహంకారంతో విర్రవీగుతూ, ఉద్యమకారులం భయపడం అంటూ కేసుకు సంబంధంలేని మాటలు మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

## రణరంగంగా మారిన తెలంగాణ అసెంబ్లీ..



-మొదటిపేజీ తరువాయి

వాయిదా వేశారు స్పీకర్ సభ, తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా బీఆర్ఎస్ నిరసన కొనసాగింది. భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు బీఆర్ఎస్ సభ్యులు. వెల్‌లోకి వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో పేపర్లు చించి స్పీకర్‌పైకి విసిరేశారు బీఆర్ఎస్ సభ్యులు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో కాంగ్రెస్ సభ్యులు ఎదురుదాడికి దిగారు. పరస్పరం పేపర్లు విసురుకోవడంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్షల్స్‌కి, బీఆర్ఎస్ సభ్యులకి మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డారు స్పీకర్ గడ్డం ప్రసాద్. భూభారతి బిల్లును అడ్డుకోవద్దని సూచించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ సభ్యులు దాడికి యత్నించారంటూ మండిపడ్డారు మంత్రి పొంగులేటి. సభలో గూండాగిరి, దాదాగిరి చేస్తామంటే కుదరంటూ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ లోపలా బయట అధికార, విపక్షాల మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడిచింది. అయితే, బీఆర్ఎస్ సభ్యులు.. స్పీకర్‌ను కొట్టేంత పనిచేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ బయటకు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.